


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 21 అక్టోబర్ 2024 : పేజీలు 8

# "నోట్" దిస్ పాయింట్





**విలేజ్ మ్యాప్‌లో ఇష్టారాజ్యంగా నోట్ ఫైళ్లు**

**విచ్చలవిడిగా సరికొత్త సర్వే నెంబర్లు**

**ఒకే తేదీన మూడు ఫైళ్లు... 16 నెంబర్లు**

**11 నోట్ ఫైళ్లతో వచ్చిన 56 నెంబర్లలో 14 నెంబర్లకు అడంగళ్లు లేవు**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్**

ఉన్న సర్వే నెంబరును సబ్ డివిజన్ చేయాలంటేనే ఒక టికెట్టుపై వంద సినిమాలు చూపించే రెవెన్యూ అధికారులు సరికొత్త సర్వే నెంబర్లను ఆఘమేఘాల మీద సృష్టించారు. సబ్ డివిజన్ చేసే అధికారం తహసీల్దార్ చేతిలోనే ఉన్నప్పటికీ ఏళ్ల తరబడి సబ్ డివిజన్ చేసుకోలేని రైతులు ఎందరో ఉన్నారు. కానీ ఆర్డీఓ ప్రత్యేక అధికారాలు ఉపయోగించి అసిస్టెంట్ డైరెక్టరు ద్వారా సర్వే చేయించి అన్ని రెవెన్యూ రికార్డులనూ అప్డేట్ చేయించాల్సినంత ప్రాముఖ్యత కలిగిన సరికొత్త నెంబర్ల సృష్టి మాత్రం నోట్ ఫైళ్ల పేరిట అత్యంత సులువుగా జరిగిపోయింది. ఒక్కరికి రెండెకరాలు ఇవ్వడానికి కూడా ఒక ఫైల్ పెట్టేశారు. మరో ఫైల్ ద్వారా రెండెకరాలను విడదీసి మళ్లీ ప్రభుత్వ భూమిగా చూపారు. అలాగే ఒకే తేదీన మూడు ఫైళ్లు పెట్టారు. ఈ ఫైళ్ల నెంబర్ల మధ్య వ్యత్యాసం వందల్లో ఉంది. ఎందుకిలా? ఆ ఫైళ్లు నిజంగా పెట్టారా? పెట్టి ఉంటే అప్పుడే పెట్టారా? మధ్యలో జొప్పించారా? ఎన్ని కరెక్టుగా ఉన్నాయి, ఎన్ని జొప్పించారు. ఈ గోల్‌మాల్ వ్యవహారం వెనుక ఎవరి హస్తం ఉందో రెవెన్యూ ఉన్నతాధికారులు తేల్చి నిందితులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ప్రస్తుత పరిస్థితుల్లో ఉంది. అందుకనుగుణంగా ఉండడం కోసం మొత్తం ఈ ఫైళ్ల కథా కమామీషు ఎలా ఉందో కూడా "నేటి దినపత్రిక సూర్య" వివరిస్తోంది.

### 1974లో రెండు నోట్ ఫైళ్లు...

ఆర్.డిస్.నెం.1136/74 ఒకటి. ఆర్.డిస్.నెం.1185/74 మరొకటి. ఈ రెండు నోట్ ఫైల్ నెంబర్ వేసి విషయం రాశారుగానీ సీలు, సంతకం లేవు. అలాగే 1136 నెంబరు ఫైలుకు తేదీ కూడా లేదు. 1185 నెంబరుకు మాత్రం 29.3.1974 అని ఉంది. అంటే ముందు ఫైలు దీనికన్నా ముందు మూడునెలల్లో పెట్టి ఉండాలి. 1974 జనవరి 1వ తేదీనే ఆ ఫైల్ పెట్టారనుకుందాం. జనవరి 1న మొదటి ఫైలు, మార్చి 29న రెండో ఫైలు ఈ రోజులు కలిపి చూసినా మొత్తం 88 రోజులు. ఈ 88 రోజుల్లో 12 ఆదివారాలు, 5 పండుగలు (జనవరి 4 బక్రీద్, 14 సంక్రాంతి, 26గణతంత్ర దినోత్సవం, ఫిబ్రవరి 20 శివరాత్రి, మార్చి 24 ఉగాది) 17 రోజులు పోతే 71 రోజులు. ఇక ఫైళ్ల విషయానికొద్దాం. 1136 నుంచి 1185 వరకు 50 ఫైళ్లు అంటే 1974లోనే 71 రోజుల్లో ఆర్.డిస్. పేరిట 50 ఫైళ్లు పెట్టేశారు.

### సరికొత్త నెంబర్లు సబ్ డివిజన్లు అయ్యాయి

ఈ రెండు నోట్ ఫైళ్ల ఆధారంగా పాత సర్వే నెంబర్లయిన 1170, 1171 నుంచి 1214-1222 అంటే మొత్తం తొమ్మిది నెంబర్లు పుట్టు కొచ్చాయి. మీ భూమి అడంగళ్ల ప్రకారం చూస్తే మొదటిదైన 1214వ నెంబరు ఎనిమిది సబ్ డివిజన్లుగా మారింది. అయితే అవి కూడా వరుసగా లేవు. 1214-2, 1214-6 సబ్ డివిజన్లు లేవు. అయినప్పటికీ మొత్తం 4లో

# మైనర్ బాలిక హత్య కేసులో నిందితుడు అరెస్ట్ : ఎస్పీ

**ప్రేమ వ్యవహారమే హత్యకు కారణం**

**కడప రిమ్స్‌లో చికిత్స పొందుతూ దస్తగిరమ్మ మృతి**



గోపవరం, మేజర్‌న్యూస్: మైనర్ బాలికపై పెట్రోల్ పోసి నిప్పంటించిన సంఘటనలో నిందితుడు విగ్నేష్‌ను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని రామాంజనేయ పురానికి చెందిన విగ్నేష్‌కు దస్తగిరమ్మ మధ్య ఐదు సంవత్సరాల నుంచి ప్రేమ వ్యవహారం నడుస్తున్నదని, కానీ విగ్నేష్ ఆరు నెలల క్రితం మరో అమ్మాయితో వివాహం చేసు కోవడంతో వారి ప్రేమ వ్యవహార మధ్య బ్రేక్ పడిందన్నారు. విగ్నేష్ దస్తగిరమ్మను వదిలించుకోవాలని ఉద్దేశంతో ఒక పథకం ప్రకారం పిపి కుంట సమీప అటవీ ప్రాంతంలో రహస్యంగా కలుసు కోవాలని చెప్పగా, శనివారం ఉదయం దస్తగిరమ్మ బీజే ఎస్సార్ కళాశాల నుండి ఆటోలో బయలుదేరింది. పాలి టెక్నిక్ కళా శాల వద్ద విగ్నేష్ అదేఆటోలో ఎక్కిసెంచరీ ఫ్యాక్టరీ సమీపంలో ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ ఆమెపై లైంగిక దాడికి పాల్పడి పెట్రోల్ పోసి నిప్పంటించి పారిపోయాడు. ప్రాణభయంతో దస్త గిరమ్మ కేకలు వేయడం, స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మైనర్ బాలికను చికిత్స నిమిత్తం బద్వేల్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం రిమ్స్ ఆస్పత్రికి తీసుకొని రాగా చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారు జామున దస్తగిరమ్మ ప్రాణాలు విడిచిందని ఎస్పీ తెలిపారు. దస్తగిరమ్మ ఇచ్చిన మరణ వాంగ్మూల ప్రకారం కేసు నమోదు చేసి నిందితుని కడప బైపాస్ రోడ్డులో అదుపులోకి తీసుకున్నామన్నారు. మైనర్ 2లో

**నిరాడంబంగా**

# మా 'రాజు' చమర్తి జన్మదిన వేడుకలు

**పెద్ద ఎత్తున హాజరైన టిడిపి శ్రేణులు**

**పార్లమెంట్ వ్యాప్తంగా అంబరాన్నంటిన సంబరాలు**

**ఆప్తున్ని కోల్పోవడంతో రాజంపేటలో అర్ధాంతంగా ముగిసిన వేడుకలు**

**ప్రతి ఒక్కరికే అండగా ఉంటానని జన్మదినం సందర్భంగా హామీ**





అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ రాజు ప్రముఖ విద్యాసంస్థల అధినేత, రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు జన్మదిన వేడుకలు ఆదివారం నాడు అంగరంగ వైభవంగా టిడిపి శ్రేణులు అభిమానులు నిర్వహించారు. రాజంపేట పార్ల మెంట్ వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో ఆయన అభి మానులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు చేశారు. ఉదయం నుండి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పార్లమెంటు కార్యాలయం వద్ద హాజరై వేడుకలు నిర్వహించారు. అయితే భారీగా వచ్చిన జన అభిమాన నాయకులు కార్యకర్తలు మధ్య చమర్తి జన్మదిన వేడుకలు కార్యకర్తలు నిర్వహించారు. అయితే అంగరంగ వైభవంగా భారీగా నిర్వహించాలనుకున్న వేడుకలను తనకు మంచి మిత్రుడు ఆత్మీయు డైన ఒంటిమిట్టకు చెందిన సీనియర్ నాయకులు బోడే సుబ్బనాయుడు ఆకస్మికంగా మృతి చెందడంతో భారీగా తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు నిరాశపర్చకూడదని ఉద్దేశంతో పార్లమెంట్ కార్యాలయంలో అందరినీ కలిసి నిడారంభంగా పుట్టిన రోజు వేడుకలు చేసుకుని, ఒంటిమిట్టకు వెళ్లి సుబ్బానాయుడు మృతదేహానికి నివాళులర్పించారు. 4లో

# గ్రామాల అభివృద్ధే దేశాభివృద్ధి

– టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: గ్రామాల అభివృద్ధే దేశాభివృద్ధి సాధ్యమని, అందుకు సిఎం చంద్రబాబు ప్రత్యేక కృషి చేస్తున్నారని వేంపల్లె మండలం టిడిపి పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఇడుపులపాయ గ్రామంలో ఉన్న ఎస్సీ కాలనీలో ఆయన టిడిపి నాయకుల కలిసి పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. రూ. 10 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ స్వరాజ్య స్థాపనకు సిఎం చంద్రబాబు దృష్టి సారించారన్నారు. దేశానికి పట్టుగొమ్మలు గ్రామాలని, ఆ గ్రామాల్లో కనీస వసతులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం శ్రద్ధ పెట్టిందన్నారు. గత వైకాపా 5 ఏళ్ల పాలన ఎక్కడ చూసినా రోడ్లు అధ్వానంగా దాపురించి ఉన్నాయన్నారు. గ్రామాల పరిస్థితి దారుణమన్నారు. గతంలో పంచాయతీలకు నిధులు విడుదల చేయని కారణంగా అధ్వాన స్థితిలో ఉన్నాయని, నేడు సిఎం చంద్రబాబు సారధ్యంలో గ్రామ పంచాయతీ ప్రగతి బాట పట్టాయని, విజన్ కలిగిన చంద్రబాబు మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండడం అదృష్టమన్నారు. అంతేకాకుండా టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి పులివెందుల నియోజకవర్గంలోని అన్ని మండలాల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఇ శ్రీనివాసులు, ఏపిఓ శాలిని, టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి, సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్, జనసేన అధ్యక్షుడు డాక్టర్ హరిష్ బిజెపి ఉపాధ్యక్షులురాలు సుస్మా వెంకటస్వామి, పిపి చెంద్రాయుడు, లక్షన, వీరభద్ర, తెలంగాణ వలి, మహమ్మద్, వేమాకుమార్, డక్కారమేష్, జబిబుల్లా, కిషోర్, మడక శ్రీను, గణేష్ నాయక్, రాజా నాయక్, తదితరులు పాల్గోన్నారు.

## గ్రంథాలయ అభివృద్ధిపై దృష్టి సారించండి

### జిల్లా కార్యదర్శి సయ్యద్ అమీరుద్దీన్



చాపాడు మేజర్‌న్యూస్: మండల శాఖ గ్రంథాలయం అభివృద్ధిపై దృష్టి సారించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సయ్యద్ అమిరుద్దీన్ మండల గ్రంథాలయ శాఖ అధికారి జె. శివశంకర్ రెడ్డికి సూచించారు. ఆదివారం మండల శాఖ గ్రంథాలయాన్ని ఆయన తనిఖీ చేశారు.అనంతరం గ్రంథాలయంలోని రికార్డులను పరిశీలించడం జరిగినది. దిన ,వార ,మాస ,పత్రికలను పరిశీలించారు, గ్రంథాలయానికి రావాల్సిన సెస్సు బకాయిలు , గ్రంథాలయ అభివృద్ధి ,పాఠకుల సంఖ్య ,సభ్యత్వములు మొదలైన వాటిమీద దృష్టి సారించాలని ఆదేశించారు గ్రంథాలయమును ప్రజలు సద్వినియోగం చేసు కొనేల నిర్వహణ వుండాలని గ్రంథాలయ అధికారి జె శివశంకర్ రెడ్డికి సూచించారు.

## దస్తగిరమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలి

### నిందితుడు విగ్నేష్ ను కఠినంగా శిక్షించాలి అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ,

పోరుమామిళ్ల మేజర్ న్యూస్: కడప జిల్లా బద్వేల్ తాలూకా గోపవరం మండలం సెంచరీ ప్లైవుడ్ సమీపంలోనీ ముళ్ళ పొదల్లోకి ఇంటర్ విద్యార్థి దస్తగిరమ్మను తీసుకెళ్లి హత్యాచారం చేసి నిప్పంటించిన విగ్నేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని కఠినంగా శిక్షించడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవాలి అని వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్, మరియు జిల్లా ఎస్పీ లకు విజ్ఞప్తి చేస్తున్నట్లు అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు తెలిపారు. ఇంటర్ విద్యార్థి దస్తగిరమ్మ యొక్క శరీరం 80 శాతం కాలిన గాయాలతో కడప రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందడం బాధాకరమన్నారు. బాగా చదివి ప్రయోజకురాలు అయ్యి కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటుందని తల్లి దండ్రులు ఆశించిన సమయంలో ఆమె మృతి కుటుంబానికి తీరని శోకం మిగిల్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ఖాజావలి,జిల్లా కో కన్వీనర్ గంప శ్రీనివాసులు పాల్గొన్నారు.

# గోపవరం సర్పంచ్ భర్త వెంకటసుబ్బయ్య మృతి

కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా॥ దాసరి సుధ



గోపవరం, మెజర్‌న్యూస్ : ఆదివారం గోపవరం సర్పంచ్ భర్త వెంకట సుబ్బయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందిన విషయం తెలి సిందే. నిన్న ముందుగా నిర్ణయించన కార్యక్రమాలు ఉండటం వలన ఈ రోజు గోపవరం లోని వారి నివాసానికి వెళ్లి వారి సతీమణిని ,కుటుంబ సభ్యు లను పరామర్శించిన బద్వేల్ నియోజక వర్గ శాసన సభ్యురాలు డా. దాసరి సుధ వెంకట సుబ్బయ్య మరణం పార్టీకి, వ్యక్తిగతంగా మాకు తీరని లోటు అని వారి కుటుంబ సభ్యులకు పార్టీ పరంగా అన్ని రకాలుగా అండగా ఉంటామని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, యం.పి.టి.సి సరస్వతి పాల్గొన్నారు.

## కళకళ ఆడుతున్నఖరీఫ్ సాగు



రాజుపాళెం, మేజర్ న్యూస్: అల్పపీడన ద్రోణి వల్ల ఓ మాదిరి వర్షపాతం ఈ ప్రాంతంలో నమోదయింది ఖరీఫ్ సీజన్ నుంచి సాగైనా పంటలు పచ్చదనం సంతరించుకుంది రాజుపాళెం మండలంలో పత్తి 1527, కంది1144, మినుము750, వరి1954, జొన్న98 ఎకరాలలో పంట సాగు అయింది అల్పపీడన ద్రోణి వల్ల అధిక వర్షాలు నమోదు కాకపోవడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు ఆ ప్రభావం సాగైనాపంటల పైన పడలేదు పచ్చని పైర్ల వల్ల రైతుల ముంగిట్లో ఆనందం కనిపిస్తోంది అయితే ఈ వర్షాలకు చీడపీడల నివారణకు పురుగు మందులు చల్లే పనిలో రైతులు నిమగ్నమై ఉన్నారు.ఈ నెలలో మళ్లీ వర్షాలు కురుస్తాయని వాతావరణం నిపు ణులు చెబుతున్నప్పటికీ రైతుల్లో ఒకవైపు ఆందోళన ఉన్నపైర్ల పచ్చదనంతో పులకించిపోతున్నారు పంట చేతికి వచ్చేదాకా రైతన్న సాగైనా పంటల పైన కోటి ఆశలు పెట్టుకుంటారు.

## మహిళలకు భద్రత ఎక్కడ బద్వేల్ వైసీపీ ఎమ్మెల్సీ డి సి గోవిందరెడ్డి ఎమ్మెల్యే దాసరి సుధా



గోపవరం, మేజర్‌న్యూస్: కడప జిల్లా బద్వేల్ పట్టణం రామాంజనేయ నగరకు చెందిన విగ్నేష్ ఒక ప్రేమ ఉన్మాది నిన్నటి దినమున అదే ఏరియాకు చెందిన దస్తగిరమ్మ ఓ మైనర్ బాలి కను బద్వేల్ సమీపంలో ఉన్న సెంచరీ ప్లైవుడ్ ఎదురుగా ఓ ఫారెస్ట్ లోకి తీసుకెళ్లి అత్యాయత్నం చేసి అనంతరం నిప్పటించాడు, దస్తగిరిమ్మ గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వాళ్ళు పోలీసులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు, అనంతరం మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ తరలించగా శనివారం నైట్ రెండు గంటలకు దస్తగిరి అమ్మ మృతి చెందింది, ఇది తెలుసుకున్న బద్వేల్ వైసీపీ ఎమ్మెల్యే దాసరి సుధా పరామర్శించిది, అనంతరం మీడియా సమావేశం పెట్టారు ఎమ్మెల్యే దాసరి ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి మాట్లాడుతూ దస్తగిరి అమ్మ ఘటన చాలా బాధాకరమని ఇటువంటి ఘటనను మరి ఎవరికి జరగకుండా ప్రభుత్వం నిందితుడిని కఠినంగా శిక్షించాలని వారి కోరారు, ఈ సమావేశానికి వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక హత్య కేసులో నిందితుడు అరెస్ట్ : ఎస్పీ

(మొదటి పేజీ తరువాయి)

బాలికపై జరిగిన దాడి కేసుల 24 గంటల్లోనే నిందితుడిని పట్టుకోవడం జరిగిందని ఎస్పీ తెలిపారు. నిందితులను త్వరగా పట్టుకోవడంలో విశేష కృషి చేసిన మైదుకూరు డిఎస్పి రాజేంద్ర ప్రసాద్‌ను , బద్వేల్ రూరల్ సీఐ నాగ భూషణం, గోపురం ఎస్ఐ శ్రీ కాంత్ లను ఎస్పీ అభినందించారు.



దస్తగిరిమ్మను కిరోసిన్ వేసి హత్య చేసిన విగ్నేష్



దస్తగిరిమ్మ మృతి దేహం వద్ద విలపిస్తున్న బంధువులు

## ఛత్తీస్‌గడ్‌లో ఐఈడీ పేలి బ్రహ్మంగారి మఠానికి చెందిన జవాన్ మృతి గ్రామంలో విషాదఛాయలు




బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : చతిస్గడ్ సమీప ప్రాంతంలో శుక్రవారం అర్ధ రాత్రి చోటు చేసుకున్న మావోయిస్టులు అమర్చిన బాంబు పేలిన ఘటనలో బ్రహ్మంగారి మఠం మండలంలోని పాపిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన కొడవటికంటి రాజేష్ (37) మృతి చెందాడు ఈ వార్త తెలియగానే మండల వాసులు, గ్రామ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. బంధువులు తెలిపిన వివరాలకు మేరకు నారాయణపూర్ జిల్లా అబుజ్ మడ్ ప్రాంతంలోని కోడ్లియార్ గ్రామ సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటు చేసుకుందని వారు తెలిపారు మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా భద్రతా బలగాలు ఓర్చా, మొహండి, ఇరాక్ బట్టి అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహించాయని అర్ధరాత్రి సమీపంలో బలగాల బేస్ క్యాంపునకు వస్తుండగా ఐఈడి బాంబులపై ప్రమాదవశాత్తు జవాన్ కాలు వేయడంతో ఒక్కసారిగా పేలుడు సంభవించి మృతి చెందినట్లు తెలియజేశారు జవాన్ రాజేష్ మహారాష్ట్రలోని సతారా జిల్లాకు చెందిన ఐటిబిపి 53వ బెటాలియన్ బేస్ క్యాంపులో జవాన్‌గా విధులు నిర్వహిస్తున్నారని తెలియజేశారు జవాన్ రాజేష్ కు భార్య స్వాతి ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు ఘటన విషయాన్ని తెలుసుకొని గ్రామ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు ఆదివారం అర్ధరాత్రి సమయానికి వారి పార్థివ దేహం పాపిరెడ్డి పల్లె గ్రామానికి చేరుకుంటుందని సోమవారం ఉదయం గ్రామస్తుల సమక్షంలో పాపిరెడ్డి పల్లె గ్రామంలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు.



# ఆటో కార్మికుల జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలి

## - చేనేత నాయకులు రామారావు కాలనీపురం సహదేవ ఆకాంక్ష



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఆటో కార్మికుల జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని చేనేత కార్మిక నాయకులు రామారావు కాలనీ పురం సహదేవ అకాంక్షించారు.శ్రీచౌడేశ్వరి గుడి సర్కిల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం దసరా వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ దసరా వేడుకలకు రామారావు కాలనీపురం సహదేవ ముఖ్య అతిధిగా హాజర య్యారు. ఈ సందర్బంగా ఆటో స్టాండ్ వద్ద సాంప్రదాయబద్ధంగా పండుగ వేడుకలు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా ఆటోస్టాండును రంగురంగుల పూలతో అలకరించి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి స్థానిక ప్రజలకు మిఠాయిలు పంచి పెట్టారు.అనంతరం మాయబజార్ మీదుగా కదిరి రోడ్డు,చౌడేశ్వరి సర్కిల్ వీధి నుండి చౌడేశ్వరి అమ్మవారి ఆలయం వరకు పురవీధుల్లో ఆటోలు ప్రదర్శనగా చేరుకోవడం జరిగింది.అదేవిధంగా లాభాల గంగమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వనభోజనాల కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులంతా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ముఖ్య అతిథిగా హాజరైన రామా రావు కాలనీకి చెందిన పురం సహదేవ మాట్లాడుతూ ఆటో రథచక్రాలు,ఆటో కార్మికుల జీవితాలు సంతోషంగా ముందుకు సాగాలంటే శ్రీచౌడేశ్వరి మాత చల్లని చూపు,అమ్మవారి ఆశీస్సులు వారిపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించా మన్నారు. ప్రయాణికులను వారి గమ్యస్థానానికి సురక్షితంగా చేర్చడంలో ఆటో కార్మికులు మానవత్వాన్ని చాటే విధంగా సేవలందించాలని సూచించారు. చౌడేశ్వరి గుడి సర్కిల్ ఆటో యూనియన్ ప్రజలకు,ఆటో ప్రయాణికులకు అందిస్తున్న సేవలను అభినందించారు. ఈ సందర్బంగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆటో యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ పురం సహదేవ ముఖ్య అతిథిగా హాజరైన దసరా వేడుకలు ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహిం చుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆటోలో ప్రయాణించే వారి భద్రతను దృష్టిలో ఉంచుకొని సురక్షితంగా చేర్చేలా సేవాభావంతో తాము ముందుకు సాగుతా మన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు..

# నేటి నుంచి అన్నదానం



సుండుపల్లి మేజర్ న్యూస్ శ్రీశ్రీశ్రీ విరుపాక్షేశ్వర స్వామి శివాలయము నందు సోమవారం నుంచి ప్రతిరోజు మధ్యాహ్నం మాలాధారణ అయ్యప్ప, గోవిందు స్వాములకు అన్నదానం నిర్వహించబడుతుందని ఆలయ నిర్వాహకులు తెలియజేశారు.మండలంలోని ప్రతి మాలాధారణ స్వాములు హాజర అవ్వాలని తెలిపారు.

# ఎమ్మెల్యే జహా ఆదేశాలతో కట్టు కాలువ శుభ్రం



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి గ్రామీణ మండలం,వేంపల్లి గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాలతో బైగారి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం నాయకులు జెసిబితో శుభ్రం చేయించారు.పైన ఉన్న కదిరమ్మ,వెంకటమ్మ చెరువుల నుండి వచ్చే ఊటనీరు ప్రవహించే కాలువలను మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష ఆదేశాలతో వేంపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు జెసిబితో శుభ్రం చేసి బురద మట్టిని ఇతర ప్రాంతాలకు తరలించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి రంగప్ప, మేళ్ల వెంకటరమణలు మాట్లాడుతూ మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా ఆదేశాలతో ఎగువన ఉన్న చెరువుల నుండి ఊటనీరు ప్రవహించే కాలవలు పిచ్చి మొక్కలు గడ్డితో పేరుకుపోవడంతో స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు తమ సొంత నిధులతో శుభ్రం చేయించడం జరిగిందని, కాలువలో శుభ్రం చేయడంతో ఊటనీరు వేంపల్లి చెరువుకు,చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు చేరుతుందని తెలిపారు. కార్యక్రమంలో రాజకుమార్, చంద్రబాబు, మధు, కన్నెమడుగు సోమశేఖర్, ప్రకాష్ నాయుడు, కదిరప్ప, రాయచోటి శశికుమార్,బైగారి జగన్నాథ నాయుడు, ఉదయ్ కుమార్, తిరుపతి నాయుడు, చైర్మన్ సుబ్రహ్మణ్యం, రాజు, సురేష్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు సత్వరమే గ్రాట్యూటి అమలు చేయాలి

## - ఏపీ అంగన్వాడీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలితమ్మ



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని,మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ జీవో విడుదల చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ డిమాండ్ చేశారు.ఆదివారం రాయచోటిలోని స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా జనరల్ బాడీ సమావేశం సరోజమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్స్ సర్వీసులో ఉండి చనిపోయిన వారికి దహన సంస్కార ఖర్చులు క్రింద రూ.20 వేలు, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగంలో ప్రాధాన్యతనివ్వాలని, సమ్మె కాలంలో చనిపోయిన వారికి కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో జరగబోయే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో అంగన్వాడీల సమస్యలపై చర్చించి సమ్మె కాలపు హామీలు అమలు చేయాలని ఆ మేరకు జోవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్య క్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు మంజుల,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, సాంబశివ, ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు పి.ఎల్ నర్సింహులు, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధగాళ్ళ శ్రీనివాసులు,అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగేశ్వరి, సరోజమ్మ, సుజాత, అనురాధ, దుర్గా, విజయ కుమారి, భారతి, రమణమ్మ, సీతా పాల్గొన్నారు.

# పిడుగు పడి 15 పొట్టేళ్లు మృతి



గాలివీడు, మేజర్న్యూస్ : అన్నమయ్య జిల్లా, గాలివీడు మండలం, తూముకుంట పంచాయతీ, నాయనివారిపల్లెకి సంబంధించిన కోర్రు రామప్ప నాయుడు, అనే గొర్ల కాపరికి సంబంధించిన 15 పొట్టేండ్లు ఆదివారం సాయంత్రం 4:40 గంటలకు పిడుగు పడి అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గొర్ల యజమాని రామప్పనాయుడుని పరామర్శించి మృతి చెందిన గొర్లకు సం బంధించి ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. ఈ విషయమై ఆయ పశుసంవర్ధక శాఖ అధికారులతో మాట్లాడారు.

# పేదలకు అల్పాహారం వితరణ



నందలూరు, మేజర్ న్యూస్: నందలూరు మండలంలోని నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీ, అరవపల్లి బంగ్లా కూడలి నందు లయన్ లిమన్నెం రామమోహన్ ఆఫ్ స్పెషల్ పోలీస్ తమ కుమారుడు మన్నెం యశ్వంత్‌లి జన్మదినం సందర్భంగా లయన్స్ వాకర్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో పేదలకు అల్పాహార వితరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో లయన్ మన్నెం రామ మోహన్, లయన్ కుర్రా మణి యాదవ్, వాకర్ మోడపోతుల రాము, దాసరి నరసింహులు( అద్వకేట్), వాకర్ గాడి సునీల్ రెడ్డి, గంధం గంగాధర్, తీగల కుంట వెంకటేష్, గుండు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డే సుబ్బానాయుడు మృతదేహానికి నివాళులర్పించిన బత్యాల



ఒంటిమిట్ట, మేజర్ న్యూస్: రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలం చింతరాజుపల్లి పంచాయితీ పత్రపల్లి గ్రామనివాసి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ మరియు శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ బొడ్డే సుబ్బానాయుడు ఈరోజు ఆదివారం నాడు ఆకస్మికంగా మృతి చెందగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి, వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయునికి అశ్రు నివాళి అర్పించిన చమర్తి



ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ రాజంపేట నియోజకవర్గం,ఒంటిమిట్ట మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఒంటిమిట్ట దేవస్థానం మాజీ చైర్మన్, మాజీ సర్పంచ్ బోడె సుబ్బానాయుడు ఆకస్మికంగా మృతి చెందగా నేడు వారి వారి పార్థివ దేహాన్ని సందర్శించి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆత్మీయునికి అశ్రు నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ మంచి వ్యక్తి, సౌమ్యుడు సుబ్బానాయుడు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని ఆయన వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# చమర్తి జగన్‌మోహన్‌రాజు జన్మదినం సందర్భంగా పలువురు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపిన సందర్భంగా....చిత్రమాలిక

















## మా 'రాజు' చమర్తి జన్మదిన వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)



పార్లమెంట్ వ్యాప్తంగా చమర్తి జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటితే రాజంపేట పార్లమెంట్ కేంద్రంలో మాత్రం స్వయాన అధ్యక్షుడే ఆప్తుని కోల్పోవడంతో వచ్చిన వారిని నిరాశపరచకూడదని ఉద్దేశంతో శుభాకాంక్షలు అందుకని జన్మదిన వేడుకలను ముగించారు.

**ఆత్మీయున్ని కోల్పోయా-చమర్తి**

తనకు ఎంతో ఆత్మీయుడైన ఒంటిమిట్టకు చెందిన సీనియర్ నాయకులు సుబ్బానాయుడు ఆకస్మిక మరణం తనను కలిచివేసిందని, అలాంటి నాయకునికి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. పార్లమెంట్ కార్యాలయం వద్దకు భారీగా వచ్చిన నాయకులు కార్యకర్తలను నిరాశపర్చినందుకు క్షమించాలని, మనసు బాగా లేనప్పుడు వేడుకలు చేసుకోవడం సమంజసం కాదని, అందుకే వేడుకలను నిర్వహించకుండా కేవలం శుభాకాంక్షలతో జన్మదిన సంబరాలను ముగించామని, ఇక్కడికి వచ్చిన ప్రతి నాయకునికి కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, టీడీపీ కుటుంబ సభ్యుడైన సుబ్బానాయుడు ఆత్మకు కూడా శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని అందించేలా భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

## వీరబల్లిలోచమ్మర్తి జగన్ రాజు పుట్టినరోజు వేడుకలు



వీరబల్లి , మేజర్ న్యూస్ రాజంపేట టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి వారి అభిమాన నేతకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఎం .భాను గోపాల్ రాజు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకొని, ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు .జగన్మోహన్ రాజు పుట్టినరోజు కార్యకర్తలందరకి పండుగ లాంటిదని ఆయన తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మండల సీనియర్ నాయకులు సురేంద్రారెడ్డి, అమరేశ్వర రాజు ,శ్రీధర్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు రెడ్డి, రాజరాజు,విరామృత నాయుడు, భాస్కర్‌రాజు, ప్రసాద్ రాజు, నేతి రామ్మోహన్, చలపతి, సాయిరాం రాజు, నాగప్పనాయుడు, సీతారామ రాజు, తిమ్మయ్య, మధు, రామ్మోహన్ రాజు, సందీప్‌కుమార్ రెడ్డి, వీరనాగయ్య, రామకృష్ణంరాజు, వినయ్, రమణ, మహేష్, నాని, సాయి, రాజా, రవి, తేజ, గంగాధర్, చందు, కిరణ్, బుజిబాబు,రాజా, హరితేజ, రమణ, వినోద్, రమణ, సుబ్బరామ, వెంకటరమణ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో మిట్స్ విద్యార్థి ప్రతిభ



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలో గల మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు బి.టెక్ మూడవ సంవత్సరం - ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ చదువుతున్న మోక్షిత్ దుబాయ్ నగరంలో జరిగిన ఐఈఈఈ కమ్యూనికేషన్ సొసైటీ స్టూడెంట్ టెక్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఈ సమ్మిట్‌లో ఈ విద్యార్థి మొబైల్ కమ్యూని కేషన్‌లో పురోగతిపై లైటింగ్ టాక్ ఇచ్చినట్లు ఆయన అన్నారు.అంతర్జాతీయ వేదికగా జరిగిన ఈ సదస్సులో పాల్గొన్న ప్రొఫెసర్లచే ప్రశంసలు పొందినట్లు ఆయన అన్నారు. వివిధ దేశాల నుంచి సుమారు 300 మంది విద్యార్థులు ఇందులో పాల్గొనగా మన రాష్ట్రం నుంచి మోక్షిత్ కు ఈ అవకాశం వచ్చిందని ఆయన అన్నారు.కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్‌చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తినాదెళ్ల, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్ మోక్షిత్‌ను అభినందిచారు.

## "నోట్" దిస్ పాయింట్

(మొదటి పేజీ తరువాయి)

ఎనిమిది నెంబర్లున్నాయి. ఎలాగంటే 7, 8 నెంబర్లు రెండుసార్లు ఉన్నాయి (1214-7, 1214-8తో పాటు 1214/7, 1214/8). ఈ రకమైన నెంబర్లున్నాయంటే గోల్ మాల్ గ్యారెంటీ. అలాగే 1215లో మూడు, 1216లో ఏడు, 1217లో ఐదు, 1218, 1219, 1220, 1221, 1222లో నాలుగేసి చొప్పున అంటే మొత్తం 9 సరికొత్త సర్వే నెంబర్లు 43 సబ్‌డివిజన్లు అయ్యాయి.

**1979లో ఒక్కరి కోసమే...**

1979లో ఆర్.డిస్.నెం.128/79 (09.01.1979) ఫైలు ప్రకారం 1171 సర్వే నెంబరు నుంచి 1223 పుట్టుకొచ్చింది. దీని విస్తీర్ణం 2.84 ఎకరాలు కాగా అంతిమ ఒక్కరికే ఇచ్చారు.

**1992లో చెరువు నుంచి రెండెకరాలు చీల్చారు**

1992లో ఆర్.డిస్.నెం.606/1992 (21.04.1992) ఫైలు పెట్టి తాళ్లపాక చెరువు(1062) నుంచి రెండెకరాలు చీల్చి ప్రభుత్వ భూమి(1224)గా చూపించారు.

**1993లో ఏకంగా 26 నెంబర్లు వచ్చాయి**

1993లో ఆర్.డిస్.నెం. ఈ/578/93 (20.05.1993) ఫైలును మాత్రం 26 నెంబర్ల కోసం పెట్టారు. దీని ప్రకారం 1171 సర్వే నెంబరు నుంచి 26 సరికొత్త నెంబర్లు (1225 - 1250) వచ్చాయి. ఇందులో పది నెంబర్లు మళ్లీ 31 సబ్ డివిజన్లు అయ్యాయి. తొమ్మిది నెంబర్లలో ప్రభుత్వ భూములే 33.48 ఎకరాలున్నాయి. ఒక నెంబరులో ఉన్న ప్రభుత్వ భూమిలో 33.48 ఎకరాలను తొమ్మిది భాగాలుగా చీల్చి మళ్లీ ప్రభుత్వ భూములుగా చూపడం అనేది అనుమానాలను రేకెత్తిస్తోంది. 1226, 1229, 1233, 1242 సర్వే నెంబర్లకైతే అడంగళ్లే రావడం లేదు.

**ఒకే ఒక్క నెంబరు, అది కూడా ప్రభుత్వ భూమే...**

1995లో ఆర్.డిస్.నెం.ఈ.880/95 (22.9.1995) ఫైలు పెట్టారు. 1171 నెంబరు నుంచి 2.23 ఎకరాలు విడదీశారు. అయితే దాన్ని మళ్లీ ప్రభుత్వ భూమిగానే చూపారు.

**ఒకే రోజు మూడు ఫైళ్లు**

1998లో ఆర్.డిస్.నెం.ఈ.546/98, 657/98, 665/98 (27.6.1998) అనే మూడు ఫైళ్లు పెట్టారు. పాతవైన 1170, 1171 నెంబర్ల నుంచి 1252 - 1267 వరకు అంటే 16 నెంబర్లను పుట్టించారు. వీటిలో ఎనిమిది నెంబర్లుకు అడంగళ్లు రావడం లేదు. ఏడు నెంబర్లు సబ్ డివిజన్లు అయ్యాయి. 1256ను మాత్రం 1256-1గా సబ్ డివిజన్ చేసి మరో మార్పు లేకుండా ప్రభుత్వ భూమిలాగే ఉండిచ్చేశారు.

**రెండేళ్లలో రెండు నెంబర్లకు రెండు ఫైళ్లు**

1999లో ఆర్.డిస్.నెం.ఈ. 651/99 (బి .05.1999) ఫైలు ప్రకారం 1119 నెంబరు (హైవే) నుంచి 1268 పుట్టుకొచ్చింది. 2000లలో ఆర్.డిస్.నెం.ఏ9/503/2000 (20.05.2009) ఫైలు ప్రకారం 1171 నుంచి 1269పుట్టుకొచ్చింది. కొత్తగాపుట్టిన ఈ రెండు నెంబర్లకూ అడంగళ్లు రాలేదు.

# అట్టహాసంగా కడప జిల్లా ఆర్యవైశ్య అఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) ప్రమాణస్వీకారం



చక్రాయపేట, మేజర్‌న్యూస్: కడప జిల్లా ఆర్యవైశ్య అఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) ప్రమాణస్వీకారం అట్టహాసంగా జరిగిందని అవోపా రాష్ట్ర అధ్యక్షులు తడవర్తి రాంబాబు తెలిపారు. చక్రాయపేట మండలంలోని గండిక్షేత్రంలో గల శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రంలో కడప జిల్లా ఆర్యవైశ్య అఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ప్రమాణస్వీకారం నిర్వహించారు. జిల్లా అవోపా అధ్యక్షులుగా గూడూరు హరికృష్ణను రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు ప్రమాణస్వీకారం చేయించారు.ఆయనతో పాటు జిల్లా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు,ఉప కార్యదర్శులు,కోశాధికారులు,ఈసీ సభ్యులు,తదితర కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారని తెలిపారు.ముందుగా అవోపా మహిళా విభాగ్ కార్యవర్గ సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి,ప్రార్థన గేయంతో పులివెందుల అవోపా అధ్యక్షులు మేడం దినేష్ అధ్యక్షతన కార్యక్రమం ప్రారంభించారని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అవోపా వ్యవస్థాపకులు కీ.శే. కే.ఆర్.కృష్ణయ్య శెట్టి 1955లో అవోపా సంస్థను స్థాపించారని తెలిపారు. సేవే లక్ష్యంగా అవోపా సంస్థ వ్యవస్థాపించడం జరిగిందన్నారు. పలు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహించి అవోపా అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.అనంతరం శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విందును స్వీకరించారు.ఈ కార్యక్రమంలో గండి శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం గౌరవాధ్యక్షులు రాయవరం శివరావు,అధ్యక్షులు పచ్చిపులుసు మురళీకిషోర్, వేంపల్లె ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర,వేంపల్లె అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్,అవోపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్,రాష్ట్ర రీజినల్ ఉపాధ్యక్షుడు అంబికేశ్వర శెట్టి,వేంపల్లె అవోపా మహిళా విభాగ్ అధ్యక్షురాలు పచ్చిపులుసు ప్రవీణా, ఉపాధ్యక్షురాలు బైరిశెట్టి నాగలక్ష్మి, కార్యదర్శి గోనుగుంట్ల సంధ్యారాణి, కడప జిల్లాలోని అవోపా యూనిట్ల కార్యవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# పార్ట్ టైం జాబ్ పేరుతో ఘరానా మోసం.!!

## లైక్‌లు కొట్టమని లక్షలు కొట్టేశారు !!




పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : పార్ట్ టైం జాబ్ పేరుతో మరో ఘరానా మోసం బయటపడింది. ఓ యువకుడి వద్ద నుండి లక్షలు కొట్టేశారు సైబర్ కేటుగాళ్లు. పంపిన లింకులకు లైక్ లు కొడితే చాలంటూ బురిడీ కొట్టించారు. భారీగా అదాయం వస్తుందంటూ మభ్యపెట్టి ఆఖరికి అతనికే కుచ్చుటోపీ పెట్టారు. మొదటి డబ్బులు వస్తున్నట్లు ఆశ చూపి తర్వాత అతని జేబుకు చిల్లుపెట్టారు. పార్ట్ టైం జాబ్స్ కోసం వెతికే యువతే వీరి టార్గెట్..వారి మాయమాటలు నమ్మి వారి వలలో పడ్డారో ఇక అంతే సంగతులు జాబ్ సంగతి ఏమో కానీ పార్ట్ టైం జాబ్ పేరుతో మరో ఘరానా మోసం బయటపడింది. ఓ యువకుడి వద్ద నుండి లక్షలు కొట్టేశారు సైబర్ కేటుగాళ్లు. పంపిన లింకులకు లైక్ లు కొడితే చాలంటూ బురిడీ కొట్టించారు. భారీగా అదాయం వస్తుందంటూ మభ్యపెట్టి ఆఖరికి అతనికే కుచ్చుటోపీ పెట్టారు. మొదటి డబ్బులు వస్తున్నట్లు ఆశ చూపి తర్వాత అతని జేబుకు చిల్లుపెట్టారు. పార్ట్ టైం జాబ్స్ కోసం వెతికే యువతే వీరి టార్గెట్ వారి మాయమాటలు నమ్మి వారి వలలో పడ్డారో ఇక అంతే సంగతులు జాబ్ సంగతి ఏమో కానీ మీ అకౌంట్ ఖాళీ అవ్వటం మాత్రం ఖాయం. టెలిగ్రామ్ వాడుతున్న వారికీ ఈమధ్య పార్ట్ టైం జాబ్స్ అంటూ రకరకాల లింక్స్ వస్తున్నాయి. అందులో నిరుద్యోగ యువత లింక్స్ క్లిక్ చేసి ఇంకా మోసపోతున్నారు. తాజాగా కడప జిల్లా జిల్లా పులివెందుల నియోజకవర్గం తొండూరు మండల పరిధిలోని మల్లెల గ్రామానికి చెందిన ఓ యువకుడు ఇలానే మోసపోయి ఏకంగా 85000 వేల రూపాయలు తగల పెట్టాడు. టెలిగ్రామ్ లో పార్ట్ టైం జాబ్ పేరుతొ వచ్చిన లింక్ ద్వారా సైబర్ నేరగాళ్ళను అప్రోచ్ అయ్యాడు. అప్పుడూ మొదలైంది మొదట వందల్లో ఆదాయం అంటూ నమ్మించిన ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## పల్లెపండుగ వారోత్సవాలలో ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



చెన్నూరు, మేజర్‌న్యూస్ : గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కమలాపురం శాసనసభ సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు. పల్లెపండుగ వారోత్సవాలలో భాగంగా ఆదివారం మండలంలోని బయనపల్లి పంచాయతీలో సర్పంచ్ తుంగ చంద్ర యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. కొండపేటలో రెండు సీసీ రోడ్లకు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రోడ్లకు తట్ట మట్టి పోసిన దాఖలాలులేవన్నారు.కూటమి ప్రభుత్వం రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించారన్నారు. అందులో భాగంగా ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ ఏర్పాటుకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు కేటాయించారన్నారు. టీడీపీ పాలనలోనే గ్రామాలకు మహర్థశ వస్తుందన్నారు. అనంతరం ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డ్వామా పిడి ఐ.జె.విజయ్ కుమార్,డ్వామా అదనపు పిడి నాగరత్నమ్మ, ఏపీడి సోమశేఖర్,పిఆర్ ఎస్ఈ శ్రీనివాసులు రెడ్డి,ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, తహసీల్దార్ సరస్వతి,పిఆర్ ఏఈ మల్లికార్జున్ రావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఉమామహేశ్వర్ రెడ్డి,ఏపీఓ శైలజ,మండల, స్థానిక టీడీపీ నాయకులు పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో పోలీసు నాకాబంది



పులివెందుల, మేజర్‌న్యూస్ : కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఆదివారం తెల్లారుజామున ఉదయం మూడు గంటల నుండి 6 గంటల వరకు వరకు పులివెందుల సబ్ డిజనల్ ఆఫీసర్ డీఎస్పీ మురళి నాయక్ తో పాటు నలుగురు సిఐలు, ఐదుగురు ఎస్సైలు, 150 మంది సిబ్బందితో కలసి నగరి గుట్ట నందు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో మొత్తం 20 బైక్స్, సరైన పత్రాలు లేని నాలుగు ఆటోలు మరియు 50 లీటర్లు నాటు సారాయి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఎక్కడైనా నాటుసారా మటక చట్ట వ్యతిరేక పనులు నిర్వహిస్తున్న వారిపై ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో భాగంగా పోలీస్ సిబ్బంది నాకాబంది నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బద్వేలు విద్యార్థిని మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి



గోపవరం, మేజర్ న్యూస్: ఆగత్యానికి గురైన ఇంటర్ విద్యార్థిని కడప రిమ్స్ లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన సంఘటన విషాదకరం . సమాజంలో మానవ మృగాలను కూకటివేళ్లతో పెకిలించాల్సిన అవసరం ఉంది. చట్టాలను కఠినతరం చేసి మరియు విచారణ, తీర్పులు త్వరితగతిన వెలువడే విధంగా న్యాయస్థానాలు పని చేయవలసిన ఆవశ్యకత ఉంది. ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా ఇటువంటి వారిని ఉరితీయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకి, పోలీసు యంత్రాంగానికి సూచించారు

# జన సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



అట్లూరు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జన సురక్ష భీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలపై శనివారం అట్లూరు మండలం లోని కుంభగిరి గ్రామంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎల్‌డిఎం జనార్ధన్ మాట్లాడుతూ మారుతున్న సమాజంలో ప్రతి ఒక్కరూ బీమాను కలిగి ఉండాలన్నారు. ఏడాదికి కేవలం 436 రూపాయల ప్రీమియంతో ప్రమాద బీమా కింద రెండు లక్షల రూపాయలు అన్ని రకాల మరణాలను కవర్ చేస్తుందని అలాగే పీఎం ఎస్బివైలో ఏడాదికి 20 రూపాయల ప్రీమియంతో ప్రమాద బీమాను కవర్ చేస్తుందని కుటుంబంలో ప్రతి ఒక్కరూ బీమాను కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అట్లూరు అంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఎస్. దుశ్వంత్ కుమార్, ఫీల్డ్ అఫీసర్ వి. రాయుడు, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు సిద్దారెడ్డి, వెంకటసుబ్బయ్య ఏపీజీబీ బ్యాంక్ బిసి కరస్పాండెంట్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# విద్యార్థి మృతి పై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిపిఐ. కార్యదర్శి గుడిమే సునీల్ కుమార్




కలసపాడు మేజర్‌న్యూస్: నేడు ఎక్కడ చూచిన ఏదో ఒకచోట అమ్మాయిలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న దుర్మార్గులను తక్షణమే ఆటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని... అవసరమైతే ఆటువంటి వారిని వెంటనే ఉరితీయాలని డిమాండ్ చేశారు విద్యార్థులు స్కూల్‌కు, కాలేజీకి వెళ్ళాలంటే భయంతో.. దారి వెంబడి వేధింపులు అబ్బాయిలు మేము చెప్పినట్టు వినకపోతే యాసిడ్ పోస్తాం చంపేస్తాము అని బెదిరించడం నేడు ఎక్కువగా సాగుతున్నాయి. అమ్మాయిలకు పోలీసుల రక్షణ కరువైంది. ఇలాగే కొనసాగితే ఎంత మంది అమ్మాయిలు ఇటువంటి దుర్మార్గుల చేతిలో బలైపోతారో తెలియడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు.. చనిపోయిన అమ్మాయి కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు

# పోలీస్ అమరవీరుల స్మారకోత్సవాలను విజయవంతం చేయాలి

### ఎస్పీ హర్షవర్ధన్ రాజు

కడప క్రైమ్ మేజర్ న్యూస్: జిల్లా వ్యాప్తంగా సోమవారం నుంచి జరిగే పోలీస్ అమరవీరుల స్మారకోత్సవాలను విజయవంతం చేయాలని ఎస్పీ హర్షవర్ధన్ రాజు పిలుపునిచ్చారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతీ ఏటా నిర్వహించే పోలీసు అమర వీరుల స్మారకోత్సవాలు సోమవారం నుండి ప్రారంభంకానున్నాయని జిల్లా ఎస్పీ .హర్షవర్ధన్ రాజు పత్రికా ప్రకటనలో తెలిపారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసుల సేవలను, త్యాగాలను కొనియాడుతూ ఈ స్మారకోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసుశాఖ సిద్ధమయ్యింది. ఈనెల 21 వ తేదీ నుండీ 31 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధుల్లో ఈ స్మారకోత్సవాలు నిర్వహించనున్నారు.విధి నిర్వహణలో అసువులు బాసిన అమర పోలీసును గుర్తు చేసుకోవడంతో పాటు సమాజంలో పోలీసుల కీలకమైన పాత్ర, విధులు, త్యాగాలు గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావడమే ముఖ్య ఉద్దేశ్యంగా ఈ స్మారకొత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ సందర్బంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నిరు. 21 తేదిన అమరవీరుల సంస్మరణ దినం, ఈ నెల 21 తేదీన ఉదయం 7:30 గంటలకు కడప నగరంలోని గల పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో పోలీసు అమర వీరుల సంస్మరణ దినం ఘనంగా నిర్వహించనున్నారు. మావోయిస్టులు, ఉగ్రవాదులు, తదితర అసాంఘిక శక్తులతో పోరాటమే గాక విధి నిర్వహణలో భాగంగా ప్రాణాలు అర్పించిన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ నివాళులు అర్పించనున్నారు. స్మృతి పరేడ్ నిర్వహించి అమరులకు శ్రద్ధాంజలి ఘటించనున్నారు.ఈ కార్యక్రమంలో ఆరవ జిల్లా అదనపు సెషన్స్ జడ్జి శ్రీ షేక్ ఇంతియాజ్ అహమద్, జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొంటారు. 21-10-2024 నుండి 31-10-2024 వరకు జిల్లా అంతట ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ముఖ్యమైన కూడళ్ళ, పబ్లిక్ ప్రదేశాల్లో అమర వీరులను స్మరిస్తూ హోర్డింగ్స్ , బ్యానర్లు మరియు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయనున్నారు. 31-10-2024 రాష్ట్రీయ ఏక్తా దివస్' సందర్బంగా ఉదయం 'సమైక్యతా పరుగు' నిర్వహించడం జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజలు, విద్యార్థులు, విద్యార్థినులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారు తప్పక పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పేర్కొన్నారు.

# కూటమి పాలనలో రాష్ట్రం అనారోగ్యం

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: ఎన్డీఏ కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనారోగ్యంగా మారిందని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎక్కడ చూసినా పారిశుధ్యం అధ్వానంగా ఉందని, దీంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. విష జ్వరాలు, డయేరియా వంటి వ్యాధులు విజృంభించాయని, వీటిని అరికట్టలేని దద్దమ్మ ప్రభుత్వంగా తయారైందన్నారు. త్రాగునీరు కలుషితం, పారిశుధ్యం లోపించడమే అందుకు ప్రధాన కారణమన్నారు. అలాగే రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని, కడప జిల్లా బద్వేలు లో యువకుడు విఘ్నేశ్, విధ్యార్థిని దస్తగిరమ్మపై ఆత్యాచారం చేసి, పెట్రోల్ పోసి నిప్పంటించాడన్నారు. ఆ విధ్యార్థిని చావు బ్రతుకులో ఉందన్నారు. బాలికలకు, మహిళలకు రక్షణ లేదని వాపోయారు. కర్నూలు జిల్లా నగరూరు గ్రామంలో విధ్యార్థిని అశ్వినితో యువకుడు సన్నీ పురుగుల మందు త్రాగించగా ఆ విధ్యార్థిని చనపోయిందన్నారు. శనివారం కడప నగరంలో టిడిపి నగర అధ్యక్షుడు సానపురెడ్డి శివకొండారెడ్డి మీద కొందరు వ్యక్తులు కర్రలతో పట్టపగలు దాడి చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం శాంతిభద్రతలు, పారిశుధ్యం, ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు మీద దృష్టి సారించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# మహిళల పై దాడులను అరికట్టాలి

### రిమ్స్ లో బాలిక మృతదేహాన్ని సందర్శించిన పౌర హక్కుల నేతలు



కడప రూరల్, మేజర్ న్యూస్: బద్వేల్ పట్టణం రామాంజనేయ పురా నికి చెందిన ఇంటర్ చదువుతున్న విద్యార్థిని(17) దారుణ హత్యపై పౌర హక్కుల సంఘం కడప జిల్లా శాఖ ఆదివారం రిమ్స్ మార్చురీ వద్ద మృతురాలి తల్లిదండ్రులను, బంధువులను, బద్వేల్ పోలీస్ అధికారులను కలసి సేకరించిన వాస్తవాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేల్ పట్టణం రామాంజనేయ పురానికి చెందిన వివాహితుడు విగ్నేష్ ,మృతురాలు ఇద్దరూ ఒకే వీధికి చెందినవారని పక్కపక్క ఇళ్లల్లో నివసించేవారని తెలిపారు. సహజంగా పరిచయం ఉండొచ్చని గత 19 వ తేదీన కాలేజ్‌కి వెళ్ళిన మృతురాలి సెల్‌కు విగ్నేష్ ఫోన్ చేసి నేను చెప్పిన చోటికి రావాలని లేకపోతే ఆత్మహత్య చేసుకుంటా నని బెదిరించడంతో మృతురాలు బాలిక అతని వద్దకు వెళ్లినట్లు తెలుస్తోందని తదుపరి విగ్నేష్ ఆమె రావడంతో తన మోటార్ బైక్‌పై ఎక్కించుకొని నెల్లూరు రోడ్ లోని సెంచరీ ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ లోకి తీసుకెళ్లి ఆమెపై లైంగిక దాడికి పాల్పడినట్టు తెలుస్తోందన్నారు. ఆమె ప్రతి ఘటించడంతో సజీవంగానే ఆమెపై ముందస్తు పథకం ప్రకారమే పెట్రోల్ పోసి తగలబెట్టి పారిపోవడం జరిగిందని మృతురాలు మంటల వేడికి తాళలేక దాదాపు రెండు పర్లాంగ్ దూరంలో ఉన్న సెంచరీ ఫ్యాక్టరీ దరిదాపుల్లోకి వచ్చిందన్నారు ఆ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులు గమనించి ఆమె వద్దకు వెళ్లి మంటలు ఆర్పడం జరిగిందని చెప్పారు అనంతరం వారు పోలీసులకు తెలపడంతో బద్వేల్ పోలీసులు వచ్చి దాదాపు 80% కాలిపోయిన ఆమెను ఆసుపత్రికి తరలించగా బద్వేల్ ఆస్పత్రి డాక్టర్లు కడప రిమ్స్‌కు మెరుగైన చికిత్స కోసం తరలించారని ఆమె తల్లి దండ్రులు తెలిపారన్నారు ఆమె చికిత్స పొందుతూ 20 వ తేదీ తెల్లవారుజామున చనిపోవడం జరిగిందని చెప్పారు ఈ సంఘటనకు పాల్పడిన విగ్నేష్ గతంలో కూడా మృతురాలని వేధించేవాడని బంధువులు తెలియజేశారని చెప్పారు ఇందులో పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి సి వెంకటేశ్వర్లు కడప జిల్లా ఉపాధ్యక్షులు. పి రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగస్తులకు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

### ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : ఏపీటీఎఫ్ 257 రీజియన్ ఆఫీసు పోరుమామిళ్ల నందు ప్రాంతీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు టి.ఖాదర్ భాష పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే మధ్యంతర భృతి 30/బీప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ అమలు చేయాలన్నారు.ఉద్యోగస్తులకు రావలసిన బకాయిలు ఏపీ జిఎల్ఐ, పిఎఫ్, ఎస్ఎల్ఎస్ బకాయిలు, మధ్యాహ్న భోజన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. స్టేట్ కౌన్సిలర్ భాస్కరరెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలు బలోపేతం చెయ్యాలంటే జీవో 117 రద్దు చేయాలన్నారు. ప్రభుత్వం సంస్కరణలతో ప్రాథమిక విద్యను నిర్లక్ష్యం చేయరాదని స్టేట్ కౌన్సిల్ గురయ్య కోరారు. ఈ కార్యక్రమములో సత్తార్, శ్రీనివాసుల రెడ్డి, భూపాలరెడ్డి, సుబ్బయ్య, రమణారెడ్డి, రామమోహనరెడ్డి పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే లక్ష్యం

### మానవత ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి
### ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



వేంపల్లె, మేజర్‌న్యూస్: ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా మానవత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మండలంలోని ప్రజలతో పాటు చూట్టు ఉన్న మండలాల ప్రజలు కూడా వచ్చి వైద్య సేవలు పొందారు. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ వంశీ విహారి, డాక్టర్ సాయిచరిత, డాక్టర్ శివబాబు, డాక్టర్ యోగేశ్వరబాబు లు వైద్య సేవలు అందించారు. అలాగే మానవత సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేశారు. వైద్య సేవలు పొందేందుకు వచ్చిన ప్రజలతో మమేకమై..ఆప్యాయతతో సేవలు అందజేశారు. తమ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా వివిధ సేవలు అందించేందుకు కృషి చేస్తామని, ఉత్తమ సమాజ నిర్మాణమే ధ్యేయంగా ముందుకు వెళ్తామని సంస్థ ఛైర్మన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మానవత వ్యవస్థాపకుడు రామచంద్రారెడ్డి, కార్యవర్గ సభ్యులు రామమునిరెడ్టి, డాక్టర్ రంగయ్య, డాక్టర్ రాజారాం, కావలి క్రిష్ణతేజ, చల్లా బాలాజీ, పోతిరెడ్డి శ్రావణ్, గోపి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బాలిక మృతికి కారణమైన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

### కడప జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్



చెన్నూరు, మేజర్‌న్యూస్: బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం రామాంజీ నగర్‌కు చెందిన దస్తగిరమ్మ అనే ఇంటర్ చదువుతున్న మైనర్ బాలిక పై నిప్పంటించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ మైదుకూరు డిఎస్పిని కలిసి కోరినట్లు తెలిపారు.ఈ సందర్బంగా మన్సూరు అక్బర్ మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థిని మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారన్నారు. అలాగే ఘటనలోని నిందితుడిని వెంటనే అదుపులోకి తీసుకుని శిక్షించేందుకు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించాలని పోలీస్ శాఖతో బాలిక తరుపున మాట్లాడారని నిప్పంటిచ్చిన వ్యక్తిని చట్టపరంగా శిక్షించాలని ఆదేశించారన్నారు. టీడీపీ ప్రభుత్వ పాలనలో బాలికలను, మహిళలను చెడుదృష్టితో చూడాలంటే దస్తగిరమ్మ గుర్తుకు వచ్చేలా శిక్షలుంటాయని తెలిపారు. భాదిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, నిప్పంటించిన వ్యక్తిని చట్ట పరంగా ప్రభుత్వం తప్పకుండ శిక్షిస్తుందని తెలిపారన్నారు.బాధిత బాలిక తల్లిదండ్రులు హుస్సేనమ్మ, హుస్సేనయ్యను కలిసి వారిని ఓదార్చి ధైర్యంగా ఉండాలని చెప్పానన్నారు.

# గ్రామ గ్రామానికి కొత్త సొగసులు ...పల్లెపల్లెకు సిసి రోడ్లు

## అనంతసముద్రం పంచాయతీలో సిమెంట్ రోడ్డుకి భూమి పూజ



పుల్లంపేట, మేజర్ న్యూస్ గ్రామ గ్రామానికి కొత్త సొగసులు వచ్చి చేరుతున్నాయి. కూటమి ప్రభుత్వంలో పల్లె పల్లెకి సిసి రోడ్ల నిర్మించేందుకు కంకణం కట్టుకున్న ప్రభుత్వం పెద్ద ఎత్తున పల్లె పండుగ కార్యక్రమం ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సిద్ధమైందని రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్‌రెడ్డి తెలియజేశారు. ఆదివారం పుల్లంపేట మండలం అనంతసముద్రం గ్రామపంచాయతీ లోని సిద్ధవాండ్లపల్లె గ్రామంలో పల్లె పండుగ, పంచాయితీ వారోత్సవాలు కార్యక్రమములో భాగంగా రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి,ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన సిమెంటు రోడ్డు నిర్మాణము కొరకు కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం అభివృద్ధి చేసే ప్రభుత్వం అని, ఈ చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో రోడ్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని, తాగునీటి సరఫరా కూడా సక్రమంగా లేదని, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి అన్నాసముద్రం పంచాయతీ లోని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎం.పీ.డీవో జయశ్రీ, మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు,ముద్దాసుభాష్ రెడ్డి, వెంకటసుబ్బయ్య యాదవ్, యూనిట్ ఇంచార్జ్ కేతు రంగారెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, పిడికిటి శివ నాయుడు, నరసిం హారెడ్డి, గౌతమ్ కుమార్ రాజు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు

# మండల కార్యాలయంలో నిలిచిన ఉన్న వర్షపు నీరు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర సచివాలయాన్ని తలపించే విధంగా చిట్వేలి మండలంలో అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలు దాదాపు ఒకే ప్రదేశంలో ఉండడం ప్రజలందరికీ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి అనుకూలంగా ఉంది ఎంపీడీవో, తాసిల్దార్ ,విద్యాశాఖ, వెలుగు డిఆర్డి ఏ, ఉపాధి హామీ ,గృహ నిర్మాణ శాఖ, మండల లైబ్రరీ, అంగన్వాడి సెంటర్ లాంటి అనేక కార్యాలయాలు ఒకే దగ్గర ఉన్నాయి కానీ ఓ మోస్తారు వర్షం కురిసింది అంటే కార్యాలయాల మధ్య భాగంలో ఒక చిన్న వాగును తలపించే విధంగా నీరు పూర్తిగా అక్కడ నిలిచిపోతుంది ప్రజలకి కార్యాలయాల దగ్గరికి వెళ్లడానికి ఒక విధంగా ఇబ్బందికరంగా కూడా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు ఇంకుడు గుంతల ప్రాముఖ్యం అధికారులకు ప్రజలు తెలియజేయాల్సిన అవసరం లేదు ఇలా నిలిచిపోయిన నీరును ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి పరిష్కార మార్గం కనుగొనవచ్చు అని ప్రజలు తెలియజేస్తున్నారు ఏది ఏమైనాప్పటికీ అక్కడ నిలిచి ఉన్న నీరును ఇంకుడు గుంతల ద్వారానో లేక మరొక మార్గంలోనూ నీరు నిలిచి ఉండే విధంగా లేకుండా చేసే చర్యలు చేపట్టాలని ప్రజలు తెలియజేస్తున్నారు తక్షణమే మండల స్థాయి ఉన్నత అధికారులు జోక్యం చేసుకోవాలి తమ కార్యాలయాల్లో ముందే ఇలా నీరు నిలిచిపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తున్నది

## లక్కిరెడ్డిపల్లిలో మౌర్యా రెడ్డి జన్మదిన వేడుకలు



లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్ లక్కిరెడ్డిపల్లె మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయం నందు మండల నాయకుడు యనమల మదన్మోహన్ ఆధ్వర్యంలో మంత్రి మండపల్లి రాం ప్రసాద్ రెడ్డి సోదరి శ్రీలతమ్మ కుమారుడు, టిడిపి యువనాయకుడు మౌర్యారెడ్డి జన్మదిన వేడుకలు లక్కిరెడ్డిపల్లిలో టిడిపి కార్యకర్తలు అందరూ ఘనంగా చేశారు మౌర్యారెడ్డి జన్మదిన సందర్భంగా ఆయన అభిమానులు కుర్నూతల గ్రామనికి చెందిన శివారెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేశారు కార్యక్రమంలో రాజంపేట డాక్టర్ సెల్ కార్యదర్శి షఫీ నాయక్, రామాంజనేయులు, ఆంజనేయులు, రమణ చంద్ర, ఆదిమూలం రెడ్డి శేఖర్, గురుస్వామి వెంకటేష్, నాగసాయి, మన్సూర్, రౌతుశంకర్, రమణ, ప్రసాద్, రామాంజ నేయులు, ఓబులేసు, ఓబులేష్‌యాదవ్, రామంజి యాదవ్, నాగిరెడ్డియాదవ్, రామచంద్ర, పృధ్వి, హేమంత్‌కుమార్, పాల్గొన్నారు.

# పసుపులేటి చలపతికి దుర్గామాత ప్రసాదం అందజేత



మదనపల్లె,మేజర్ న్యూస్ : దేవీ నవరాత్రులను పురస్కరించుకొని పట్టణంలోని సొసైటీ కాలనీ నందు దుర్గామాత ఏర్పాటు చేసిన ఉత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి హాజరై ఉత్సవాల నిర్వహణకు తనవంతు సహకారం అందించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉత్సవ కమిటీ సభ్యులు పసుపులేటి చలపతిని కలిసి అమ్మవారి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ ఏడాది దసరా ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించామని,ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేస్తున్నామని,అందులో భాగంగానే కురవంక సర్పంచుకు అమ్మవారి ప్రసాదం అందజేశామన్నారు. అనంతరం పసుపులేటి చలపతి మాట్లాడుతూ సొసైటీ కాలనీలో దసరా ఉత్సవాలు ఎంతో ఘనంగా జరిగాయని, అమ్మవారి ఆశీస్సులతో మున్ముందు అత్యంత వైభవంగా నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. అమ్మవారి ప్రసాదం అంద జేసిన ఉత్సవ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## భక్తులతో కిటకిటలాడిన గంగమ్మ ఆలయం



లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ గంగ మ్మ దేవత వర్షాలు కురిపించి రైతు లు, ప్రజలు సుభిక్షంగా ఉండేలా కరు ణించి కాపాడు తల్లి అంటూ ఆది వారం గంగమ్మ దేవతకి భక్తులు బోనాలు సమర్పించి, తలనీలాలు అర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత ఆలయంకి భక్తులు తరలి రావడంతో క్యులైన్‌లలో అమ్మ వారి దర్శనం కొరకు భక్తులు వేచి ఉన్నారు. భక్తులకు తాగునీరు ఇబ్బందులు తప్ప లేదు. ఆలయ ప్రాంగణం భక్తులతో రద్దీగా మారి చిన్న పాటి జాతరను తలపించింది. ఆలయ చైర్మన్ రెడెయ్య, ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. చుట్టూ ప్రక్క ప్రాంతాల వారు కాకుండా, యితర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించు కోవడానికి భక్తులు తరలి వచ్చారు. ఆలయ పూజారులు చెల్లు వంశీయులు భక్తులకు అమ్మవారి దర్శ నాన్ని కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూజార్లు చెల్లు వంశీకులు ఆలయసిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో గ్రామపంచాయతీలకు పూర్వవైభవం



నిమ్మనపల్లె, మేజర్ న్యూస్ : కూటమి పాలనలో గ్రామ పంచాయతీలు మహర్దశ సంతరించుకోనున్నాయని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు. ఆదివారం నిమ్మనపల్లి మండలంలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాచవేటివారి పల్లెలో టిడిపి రాజంపేట పార్ల మెంటు అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన పల్లె పండుగ లో వైసీపీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం మరి కొందరు టిడిపిలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం ఆహ్వానించడంతోపాటు కలిసి కట్టుగా పనిచేసి అభివృద్ధికి బాటలు వేద్దామని పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పంచాయతీలకు కొత్త శోభను తీసుకొచ్చేందుకు శ్రీకారం చుట్టారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సర్పం చులకు సర్వాధికారాలు ఇవ్వడంతో పాటు అధిక నిధులు కేటాయించడం జరుగుతోందన్నారు. అనంతరం ఆర్.జె. వెంకటేష్ మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపేట వేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు రమణ,టిడిపి సీనియర్ నాయకులు రెడ్డెప్ప రెడ్డి,రాజన్న,రాటకొండ మధుబాబు, చంద్రారెడ్డి, నాయకులు మల్లికార్జున, శంకర, నరసింహారెడ్డి, శివకృష్ణ, ఉదయ్ కృష్ణ,ప్రసాద్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎండియు వాహనానికి భద్రత ఏదీ?



చిట్వేలి మేజర్‌న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఎండియు వాహనాల పైన ఆజమాయేషి చేసే అధికారుల పనితీరు ఏ విధంగా ఉందో అంచనా వేయవచ్చు ప్రభుత్వ ఆశయం ఎలాంటిది అయినప్పటికీ కూడా ప్రభుత్వ ఆశయాలను పాటించవలసిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది మాలే మారు పురం పంచాయతీ సచివాలయ పరిధిలో బియ్యం పంపిణీ చేసే వాహనం ఎక్కడో గ్రామీణ ప్రాంతం లో ఓ మూలలో చెట్ల మధ్య వర్షానికి తడుస్తూ ఎండకు ఎండుతూ పాడయి పోతుంటే అధికారులు నిమ్మకు నీరు తినట్లు వ్యవహారిం చడం ఎంతవరకు సమంజసం అని మండల ప్రజలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వ ఆస్తికి భద్రత ఉండదా ప్రభుత్వం లో పనిచేసే సిబ్బంది ఆస్తులను కాపాడవలసిన అవసరం లేదా ఇంతటి నిర్లక్ష్యం ఎందుకు అని ప్రజాస్వామ్యవాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు తక్షణమే ఎండియు వాహనాన్ని సంబంధిత అధికారులు తమ ఆ దినములో తమ పర్యవేక్షణలో ఉంచుకోవాలని ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు

# సిద్ధవటంలో చమర్తి జన్మదిన వేడుకలు





సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలంలోని పర మాత్మ సేవ వృద్ధాశ్రమం నందు ఆదివారం ఉదయం రాజంపేట పార్ల మెంటరీ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిద్ధవటం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్‌రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి దశరథ రామా నాయుడు, టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ముందుగా అన్నపూర్ణాదేవి కి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి వృద్ధులకు బ్రెడ్లు, బిస్కెట్స్, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపు కోవాలని,ఆ దేవుడు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు అష్టఐశ్వర్యాలతో ఉండాలని వారు తెలియజేసారు. రాజకీయాలలో నాయకులకు, కార్యకర్తలకు ఎంతో విలువ ఇస్తూ, ప్రజల మనసు దోచుకున్న మంచి నాయకుడు జగన్మోహన్ రాజు అని వారన్నారు. రాజంపేట పార్లమెంట్ టీడీపీని ముందు ఉండి నడిపిస్తూ, ఎల్లపుడు పార్టీ కోసం, కార్యకర్తల కోసం శ్రమించే నాయకునికి జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, భవిష్యత్తులో రాజంపేట పార్ల మెంట్‌లో టీడీపీని తిరుగులేని శక్తిగా నిలిపెందుకు ఆయన అడుగు జాడల్లో నడుస్తామని వారు తెలియ జేసారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీసెల్ కార్య నిర్వహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లు సంజీవరెడ్డి, మాజీ సింగల్ విండో డైరె క్టర్, బాలిరెడ్డి, సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు, అసెంబ్లీ మైనార్టీ అధ్యక్షులు డాక్టర్ వీరభద్రుడు, కాకర్ల ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీటీసీ, రాజేంద్రప్రసాద్ యాదవ్,మాజీ సర్పంచ్,కరిముల్లా భాష, నాగార్జున నాయుడు, టీడీపీ యువనాయకులు రెడ్డయ్యనాయుడు, ఎర్రనాగు శ్రీని వాసులునాయుడు, వంకర సుబ్బయ్యనాయుడు, నాగేంద్ర నాయుడు, (గని) పుల్లయ్య నాయుడు, నరేష్‌నాయుడు, హరిప్రసాదు, మురళి నాయు డు, విష్ణు వర్ధన్‌రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# దళిత వాడలో దాహం... దాహం...!

**పాటూరు పంచాయతీలో తాగునీటి కోసం పాట్లు**
**పంచాయతీ సర్పంచ్‌కు, అధికారులు**
**వర్షం పడితే చాలు నీటి ఇబ్బందులు**



నందలూరు, మేజర్ న్యూస్ నందలూరు మండలం లోని పాటూరు పంచాయతీ పరిధిలో ఎర్రిపాపయ్యగారిపల్లి దళిత వాడలో నీటికి ఇక్కట్లు మామూలుగా లేవు. మండలం త్రాగు నీటికి ఎంతో ప్రాముఖ్యం ఉన్న ప్రాంతంలో నేడు మంచి నీటి లేక ఇబ్బందులు పడు తుంటే పంచాయతీ సర్పంచ్‌కు సమాచారం ఇచ్చినా ఏటువంటి ఫలితం లేదని గ్రామ ప్రజలు అంటున్నారు. చేతి పంపు (బోరింగ్)లో అయినా నీళ్లు వస్తే అవి అయిన తాగు డమని చూస్తే అవి పని చేయక చాలా కాలం అయింది. ఇంజనీర్‌కు సమాచారం ఇచ్చినా కూడా వాయిదా వేయడం తప్ప ఫలితం లేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. పేదల సమస్యలు అంటే నాయ కులకు, అధికారుల చెవులకు వినపడవా, అదే రాజకీయంగా ఉన్న వారి సమస్యలు వెను వెంట నే పరిష్కరిస్తారు అని అంటున్నారు. ఒకటి రెండు చేతి పంపులు మా గ్రామంలో ఉన్న అవి ఒకటి కూడా పనిచేయలేదని పంచాయతీ కార్యాలయం చుట్టూ తిరిగి మా కాళ్ళు అరిగి పోతున్నాయి తప్ప పరిష్కారం దొరకలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళిత గ్రామాల అభివృద్ధి నాయకులకు పట్టదా అని గ్రామస్తులు అన్నారు. గ్రామంలోనికి పాటూరు నుంచి మంచినీటి పైపులైను 10సంవత్సరాలు ముందు వేసిన్నారు. కానీ ఆ పైపులైన్‌ను కొంత మంది పంట పొలాలకు మళ్ళీ చడం ద్వారా మా గ్రామం నీటి సమస్యలో ఉందని అన్నారు.

# గుంజన ఏరుకు రక్షణ గోడ నిర్మించండి



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ (రూరల్) రైల్వే కోడూరు మండలంలోని శాంతినగర్ సమీపంలో ఉన్న గుంజన ఏరుకు రక్షణ గోడను నిర్మించాలని రైల్వే కోడూరు స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇటీవల కాలంలో ఈ గుంజన ఏరుకు తిరుపతి నుండి, వాగేటి కోన ప్రాంతం నుండి వస్తున్న నీటి ప్రవాహానికి ఈ ప్రాంతంలో నిర్మించు కున్న ఇండ్లు, గుడిసెలు ఉన్నపలంగా గత వర్షాలలో కొట్టుకొని పోయిన విషయం విదితమే. అయితే ఈ ప్రాంతం నీటి ప్రవాహంతో ఎన్నో ప్రమాదాలును చోటు చేసుకున్నాయని అయితే ఇటీవల ఈ నిర్మాణానికి భూమి పూజ గత ప్రభుత్వం చేయాలని తపనతో టెండర్లు వేశారని అయితే వైసీపీ ప్రభుత్వం ఉనికిని కోల్పోవడంతో నూతనంగా ఏర్పడిన ఉమ్మడి ప్రభుత్వమైన ఈ ప్రాంతం నందు రక్షణ కూడా నిర్మించి ప్రజల ఆస్తులను ప్రాణ నష్టాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎంతో ఉంది. ముఖ్యంగా ఈ ఏరుకు మూడు ప్రక్కల నుండి భారీగా నీటి ప్రవాహం వస్తే గ్రామస్తులు ఎన్నో కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఎన్నో దపాలు ఈ ప్రాంతానికి రక్షణ గోడ నిర్మించాలని ఎంతోమంది ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు, మనవులను రైల్వే కోడూరు ప్రజలు ఏ కరువు పెట్టారు. అత్యంత ప్రమాదకరమైన ఈ ఏరుకు రక్షణగా గోడను నిర్మిస్తే ఎన్నో కుటుంబాలు, పలు సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ప్రజలు కోరుతున్నారు. గత టిడిపి ప్రభుత్వం చిట్వేల్ రోడ్డు నందు బ్రిడ్జిని ప్రతిష్టాత్మకంగా నిర్మించడంతో చిట్వేల్‌కి, నెల్లూరు ప్రాంతాలకు సునాయసంగా వాహనాలలో ప్రయా ణికులు ప్రయాణా లు చేపడుతున్నారు. అది టిడిపి ప్రభుత్వంలోని అప్పటి నాయకులు ప్రజల కొరకు బ్రిడ్జిని నిర్మించి ప్రజా మన్ననలను తెలుగుదేశం పార్టీ చేజెక్కించుకుందని గుంజన ఏరుకు రక్షణ కూడా తెలుగుదేశం హయాంలోని జరగాలని గతంలో శిలాఫలకం వేసిన కాంట్రాక్టర్‌కి అవకాశం ఇస్తే రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక నెరవేరుతుందని స్థానిక ప్రజలు కోరుతున్నారు . ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైల్వే కోడూరు ప్రాంతంలో అత్యంత భారీగా ఏర్పాటు చేసే ఈ రక్షణ గోడను నిర్మిస్తే ప్రజలు ప్రజలు ఎంతో సంతోషంతో ఉంటారని రానున్న వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం తప్పక రక్షణ గోడ నిర్మించాలని రైల్వే కోడూరు ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# దరియా సుజన్ కుమార్‌కు అంతర్జాతీయ అవార్డు




యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : గ్లోబల్ టూరిజం అవార్డు 2024 అందుకున్న రాక్ ఈవెంట్స్ సంస్థ హైదరాబాదులోని హెూటల్ తాజ్ డెక్కన్ లో అక్టోబర్ 19న ఆసియా ప్రైమ్ మీడియా నిర్వహించిన ప్రతిష్ఠాత్మక గ్లోబల్ టూరిజం అవార్డును తెలంగాణ రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా అందుకున్నట్లు దరియా సుజన్ కుమార్ తెలిపారు.పర్యాటక మరియు సాంస్కృతిక రంగాలలో విశిష్ట సేవలు అం దించిన వ్యక్తులకు, సంస్థలకు ఈ అవార్డులను ఆసియా ప్రైమ్ మీడియా సీఈఓ దివ్యా జయా రామన్ గారి అధ్యక్షతన అందించారని ఆయన తెలిపారు. సుజన్ కుమార్ ఒక ఉపాధ్యాయు డుగా, మేజిషియన్‌గా, అనేక ప్రభుత్వ కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా, ఈవెంట్ మేనేజర్ గా తనదైన ప్రతిభకు ఈ పురస్కారం నిదర్శనమని అన్నారు.2008 సంవత్సరంలో రాక్ ఈవెంట్స్ సంస్థను స్థాపించి అనేకమంది కళాకారుల ద్వారా దేశంలోని వివిధ రాష్ట్రాలలో భారతదేశ సంస్కృతిని ప్రతిబింబించే అనేక ప్రదర్శనలకు గానూ ఈ అవార్డు అందుకున్నట్లు ఆయన తెలిపారు.రాక్ ఈవెంట్స్ ద్వారా మ్యాజిక్ షోస్, లైవ్ మ్యూజిక్, వెడ్డింగ్ ఈవెంట్స్, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. థాయిలాండ్, సింగపూర్, మలేసియా, నేపాల్, లక్ష్యద్వీప్, మాల్దీవులు నుండి సుమారు 2500 నామినేషన్లు రాగా అందులో టూరిజంలో ఇన్నోవేషన్, సుస్థిరత వైపు నిలచిన 30 మందికి ఈ అవార్డు ఇవ్వగా అందులో రాక్ ఈవెంట్స్ కూడా ఉండడం సంతోషమని ఆయన్ అన్నారు. ఈ అవార్డు ద్వారా భారత దేశ పర్యాటకం మరియు సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా ప్రచురం చేసే భాధ్యత పెం చిందని సుజన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సుభాష్ దరియా, సుప్రదీప్, దినేష్, పీటర్ పాల్గొన్నారు.

# ఓదివీడులో ఘనంగా చమర్తి జన్మదిన వేడుకలు

రాయచోటి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం లోనీ ఓదివీడు గ్రామపంచాయతీ లో ఆదివారం అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జననేత చమర్తి జగన్మోహన్ రాజు జన్మదినం సందర్భంగా టిడిపి కార్యకర్తలు అభిమానులు కేకు కట్ చేసి, శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు.



# బద్వేల్ ఘటనలో నేరస్తుడికి మరణ శిక్ష విధించాలి

### మృతి చెందిన బాలిక కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి




గోపవరం మేజర్ న్యూస్ మహిళాపై అఘాయిత్యాల నివారణకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలి 20వ తేది ఆదివారం నాడు స్థానిక సుందరయ్య భవనం నందు ప్రజా సంఘాల ఐక్యవేదిక పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక పట్టణ కన్వీనర్ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ కడప జిల్లా, బద్వేల్ రూరల్ పరిధిలోగల సెంచురీ ప్లే వుడ్ పరిశ్రమ సమీపాన గల అడవిలో యువకుడు పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో తీవ్రంగా గాయడిన ఇంటర్ విద్యార్థిని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోవడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్ ఉన్న విద్యార్థిని ఒక దుర్మార్గుడి దుశ్చర్యకు బలికావడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై నిన్నటి నుంచి పోలీసు అధికారులు నేరస్తుడిని పట్టుకోవడంలో తీవ్రమైన కృషి చేసి నిందితుడిని అరెస్టు చేసిన పోలీస్ యంత్రాంగాన్ని అభినందిస్తూ నిందితుడికి ఉరిశిక్ష విధించి, బాధిత కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, మహిళలపై ఇలాంటి అఘాయిత్యాలు భవిష్యత్తులో జరగకుండా ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక పట్టణ నాయకులు ఎస్.కె మస్తాన్ షరీఫ్,కె.శివకుమార్, పి .మోక్షమ్మ, బాలమ్మ, కైరున్ బీ, ఫాతిమా,రాజగోపాల్,నరసింహ,రాయప్ప,శ్రీనివాసులు, హరి, యువ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్ల ఆసుపత్రిలో వైద్య సిబ్బందిని నియమించండి

### సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి




పోరుమామిళ్ల, మేజర్న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరతతో రోగులకు సేవలు అందించడంలో విఫలమవుతున్నారని అరకొరగా ఉన్న వైద్య సిబ్బందిని, ప్రభుత్వం వైద్యులను నియమించాలని పోరుమామిళ్ల సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగుమస్తాన్, పట్టణ సహాయ కార్యదర్శి కేశవ, సుబ్బయ్యలు పేర్కొన్నారు.వారు మీడియా సమావేశంలో మాట్లా డుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో దాదాపు12 మంది వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు వైద్య సేవలు అందించాల్సి ఉంది. కానీ వైద్యులు నలుగురు మాత్రమే ఉన్నారన్నారు. వైద్యులు, సిబ్బంది అరకొరగా ఉన్నారన్నారు. ఉన్న వారు సైతం నామమాత్రంగా ఎప్పుడుపడితే అప్పుడు ఇష్టమొచ్చినట్లు డ్యూటీకి వచ్చి ప్రజలకు సేవ చేయకుండా బాతాఖానికె పరిమితం అవుతున్నారని మంది పడ్డారు. కొందరు వైద్యులు ప్రయివేటు ఆసుపత్రిలో ఉండడం ఇష్టమొచ్చినట్లు రావడం పోవడం వలన రోగులకు చికిత్సలు సరిగా అందడం లేదన్నారు.ఈ ఆసుపత్రికి పోరుమామిళ్ల ,కలసపాడు ,కాశినాయన, బీ.కోడూరు మండలాల నుంచి అధిక సంఖ్యలో పేదలు వైద్యంకోసం వస్తుంటారని, అలాంటి వారిని దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారులు వెంటనే చొరవ తీసుకుని వైద్యుల కొరత తీర్చి ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసేందుకు డాక్టర్లను, సిబ్బందిని నియమించాలని వారు కోరారు.

# అయ్యప్ప భక్తునికి సన్మానం



పులివెందుల మేజర్న్యూస్ : పులివెందులలోనీ ష్టార్నపల్లి రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వామీ ఆలయంలో 41 రోజులు అయ్యప్ప దీక్ష చేపట్టిన భక్తులకు బిక్ష ఏర్పాటు చేసిన లక్ష్మి ఫైనాన్స్ అధినేత మల్లారెడ్డిని సన్మానించిన ఆలయ అర్చకులు, నిర్వాహకులు. మల్లారెడ్డి కుటుంబ సభ్యులతో అయ్యప్ప స్వామి ఆలయ పూజారి సాయి ప్రత్యేక పూజలు చేయించాడు, అనంతరం గురు స్వాములు వెంకటరామిరెడ్డి స్వామీ, శ్రీ మహా పాదయాత్ర గురు స్వామీ బండి శ్రీనివాసరెడ్డి, మల్లారెడ్డినీ సన్మానించారు, అయ్యప్ప స్వాములు కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. 41 రోజు భిక్షను ఏర్పాటు చేయడంతో పులివెందుల అయ్యప్ప మాల ధరించిన అయ్యప్ప స్వాములు హర్షం వ్యక్తం చేశారు. మాల ధరించి ఇంటిలో వసతి లేని వారంతా ఆలయానికి వచ్చి అక్కడ పూజలు నిర్వహించుకొని భిక్ష చేయడానికి వెసులుబాటు కలిగిందని అయ్యప్ప భక్తులు బిక్ష దాత మల్లారెడ్డిని కొనియాడారు. ఇలా చేయడం భక్తులకు చేయూతనివ్వడంతో పాటు పలువురికి ఆదర్శంగా నిలిచారని ఆలయ నిర్వహకులు తెలిపారు.

## నేడు ఎంపీ మాజీ ఎమ్మెల్యే రాక




బ్రహ్మంగారిమఠం, మేజర్న్యూస్: చత్తీస్గడ్లో మావోయిస్టులు అమర్చిన బాంబు పేలుడులో వీర మరణం పొందిన బ్రహ్మంగారిమఠం మండలం పాపిరెడ్డి పల్లె గ్రామవాసి జవాన్ కొడవటి కంటి రాజేష్ మృతికి నివాళులర్పించేందుకు కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి,మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి, జడ్పిటిసి సభ్యులు జడ్పీ చైర్మన్ అభ్యర్థి ముత్యాల రామగోవింద రెడ్డి బ్రహ్మంగారి మఠం మండల అధ్యక్షులు ఎంపీపీ చిలేకాంపల్లి వీరనారాయణరెడ్డి రానున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ప్రకటనలో తెలియజేశారు.

## విద్యార్థిని అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుని ఉరితీయాలి

### ఆర్ఎస్యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్




కడప మేజర్న్యూస్: బద్వేల్ పట్టణంలోని బాలికపై జరిగిన హత్యాయత్నం పై రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని ఆర్ఎస్యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ అన్నారు. కడప నగరంలోని ప్రభుత్వ బాలుల బిసి వసతి గృహంలో ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ జీవితంపై ఎన్నో ఆశలతో కష్టపడి చదువుకుంటున్న ఇంటర్మీడియట్ బాలికపై స్నేహితుడు ముసుగులో ఉన్న విగ్నేష్ దారుణానికి పాల్పడ్డారు. కలవ డానికి రమ్మని చెప్పి పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఇది చాలా బాధా కరమైన విషయం అని ఆయన అన్నారు. ఈ అత్యాచారానికి పాల్పడిన విఙ్నేశ్ పై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. లేకపోతే రోజురోజుకి మన రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచారాలు మరింత ఎక్కువ అయ్యే పరిస్థితి ఉందన్నారు. అత్యాచారం చేయాలంటే భయం పుట్టేలా చట్టాలు తీసుకురావాలని ఆయన అన్నారు. యువత గంజాయి మత్తులో ఏం చేస్తున్నారు తెలియక బాలికలపై అఘాయి త్యాలకు పాల్పడుతూ ఎదురు తిరిగితే అత్యాచారం చేసి చంపేసే విధంగా ఉన్నారన్నారు. పూర్తిస్థాయిలో మత్తు పదార్థాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్యు కడప నగర అధ్యక్షుడు కొండేటి కార్యదర్శి వెంకటేష్ ధనంజయ సాయి కుమార్ చంద్రశేఖర్ నాయకులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో పిల్లల ఆరోగ్యం భద్రం



పులివెందుల మేజర్న్యూస్ : వర్షాకాలంలో ఇన్ఫెక్షన్లు ఎక్కువగా వస్తుంటాయ్ని కావాలనే వర్షంలో తడుస్తుంటార్ను సాధారణంగా చిన్నపిల్లల్లో ఇమ్యూనిటీ తక్కువ దాంతో జలుబు, దగ్గు, జ్వరాల,భారిన పడతార్ను ఈ కాలంలో ఇంట్లోనే కాదు,ఇంటి పరిసర ప్రాంతాల్లో కూడా శుభ్రంగా ఉండేలా చూసుకోవాల్ని తరచూ డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లి కంటే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వీలైనంత వరకు పిల్లల ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చు వర్షం కాలంలో రోగ నిరోధక శక్తిని ఇచ్చే ఫుడ్ ఇవ్వాల్ని తినే పదార్థాలలో విటమిన్ సి ఉండేలా చూసుకోవాలి. ఈ రోజుల్లో పిల్లలు పానీపూరి మిర్చి బజ్జీ లాంటివి ఎక్కువగా తింటున్నారు. చిరుతిళ్లు బయటవి కాకుండా ఇంట్లో వండి పెట్టడం మంచిది.

# కృష్ణారెడ్డి సేవలు వెలకట్టలేనివి

### - చైతన్య సేవా సంస్థలో ఘన సన్మానం




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : కృష్ణారెడ్డి సిద్ధార్థ కాలేజ్ శ్రీనివాస డిగ్రీ కాలేజ్ సంయుక్త ఆధ్వర్యంలో సంస్థల అధినేత కృష్ణారెడ్డి చౌడేపల్లి, మదనపల్లిలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన రంగనాథ్ గుప్తా జ్ఞాపకార్థం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని చిన్నారులకు ఆనంద వృద్ధాశ్రమం లోని వృద్ధులకు పోషక విలువలతో కూడిన భోజనం వితరణ చేయడంతోపాటు మరియు 50 కేజీల బియ్యం చిన్నారులకు వృద్ధులకు ప్లేట్లు గ్లాసులు అందజేశారు.ఈ సందర్భంగా రంగనాథ గుప్తా పవిత్ర ఆత్మకు శాంతి చేకూరా లని ఒక నిమిషం మౌనం పాటించి కృష్ణారెడ్డి,చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి,కోశాధికారి పట్నం గిరిజమాల్, చిన్నారులు ఆనంద వృద్ధాశ్రమ వృద్ధులు రంగనాథ గుప్తకి నివాళులర్పించారు.ఈ సంద ర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ కవిత రాణి మాట్లా డుతూ 100 దేవాలయాలు కలిస్తే ఒక విద్యాలయం అలాంటి కృష్ణారెడ్డి సిద్ధార్థ జూనియర్ డిగ్రీ కాలేజ్ విద్యా సంస్థల ద్వారా దాదాపు 1500 విద్యార్థులకు విద్యను అందిస్తున్నటువంటి కృష్ణారెడ్డికి ఈరోజు ఈ కార్యక్రమాన్ని చేయడానికి కారుకులైనటువంటి రంగనాథ గుప్తాకి వారి అడుగుజాడల్లో నడుస్తున్న కృష్ణారెడ్డి సిద్ధార్థ కాలేజ్ శ్రీనివాస డిగ్రీ కాలేజ్ బృందానికి సంస్థను సందర్శించినందుకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ సంస్థ జ్ఞాపికను దుస్సాలులతో సన్మానించిన కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం కృష్ణారెడ్డి సిద్ధార్థ కళాశాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న కార్యక్రమాలను అభినందిస్తూ ఈ సంస్థలో చదువుతున్నటువంటి చిన్నారులకు భవిష్యత్తులో కృష్ణారెడ్డి సిద్ధార్థ కళాశాల వారు ఉచితవిద్య ఇవ్వ డానికి సహ కరిస్తామని భరోసా కల్పిస్తూ పిల్లలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో చేతన స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి, కోశాధికారి పట్నం గిరిజమాల్, సంస్థలోని చిన్నారులు ఆనంద్ ఆశ్రమం వృద్ధులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత బస్సు ఎప్పుడు చంద్రబాబూ...?

## ప్రశ్నించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి

కడపసిటి, మేజర్‌న్యూస్: టిడిపి ప్రభుత్వం చంద్రబాబు అధికారంలో వచ్చి నాలుగు నెలలు అయిందని అయినా ఉచిత బస్సు ప్రయాణంపై ఇంత వరకు నిర్ణయం తీసుకోలేని పరిస్థితి లో చంద్రబాబు కొట్టు మిట్టాడు తున్నాడని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి ఎద్దేవా చేశారు ఆదివారం కడప ఎర్రగుంట్ల బస్సు లో ఆమె ఆ పార్టీ నేతలు సయ్యద్ సలావుద్దీన్ మహిళా కార్యకర్తలతో కలిసి ప్రయాణించింది ఈ సందర్భంగా విజయ జ్యోతి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఉచిత బస్సు ప్రయాణం ఎప్పుడు అని అడుగుతున్నారని తెలంగాణలో తమ కాంగ్రెస్ ప్రభుత్వం వారం రోజుల్లోనే అమలు చేసిందని చెప్పారు కర్ణాటకలో కూడా అమలు చేస్తున్నారని ఏపి లో మాత్రం చంద్రబాబు ఎందుకు అమలు చేయలేక పోయారని ధ్వజమెత్తారు ఇచ్చిన హామీల్లోని పథకం అమలు చేయడానికి ఇబ్బందులు ఏమిటి ? ప్రశ్నించారు రాష్ట్రంలో ప్రతి రోజూ 20 లక్షల మంది మహిళలు ప్రయాణం చేస్తున్నారని రోజు మహిళల ద్వారా రూ.7-10 కోట్లు అంటే నెలకు రూ.300 కోట్లు ఆదాయం వస్తుంది. ఉచిత ప్రయాణం కల్పిస్తే ఈ రూ.300 కోట్లు ఆర్టీసీకి ఇవ్వాల్సి వస్తుంది అని భయమా అని ఎద్దేవా చేశారు అనేక అపద్దాలు చెప్పి మహిళల చేత ఓట్లు వేయించు కున్నారు. ఇప్పుడు మహిళల కోసం రూ.300 కోట్లు ఖర్చు చేయలేరా అని ప్రశ్నించారు మీ సూపర్ సిక్స్ హామీల్లో 4 పతకాలు మహిళలవే. ఇందులో ఉచిత ప్రయాణం ఒక్కటే తక్కువ ఖర్చు. ఇలాంటి తక్కువ ఖర్చు పథకం కూడా మీకు



అమలు చేయడానికి ధైర్యం రావడం లేదా అన్నారు అమలు చేయడం చేతకానప్పుడు హామీలు ఇవ్వకూ డదని చెప్పారు మోసాల తో ఎంతో కాలం పాలన సాగించ లే వని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో మహిళా రాష్ట్ర మాజీ ఉపాధ్య క్షులు శ్యామలమ్మ, పిసిసి మాజీ ఉపాధ్యక్షులు బండి జకరయ్య, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్య క్షులు సుశీల్ కుమార్, ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, పీస్ సంస్థల అధిపతి గౌస్ పీర్, హరి ప్రసాద్, సిరాజుద్దీన్, గంగయ్య మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పట్టణంలో హఠాత్తుగా నేలకూలిన పెద్ద చింతచెట్టు

- శరవేగంగా తొలగించిన టిడిపి నాయకులు,అధికారులు



మదనపల్లె, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉన్న చింతచెట్టు ఆదివారం ఉదయం జాతీయ రహదారిపై హఠాత్తుగా కూలిపోయింది.సైకిలుపై వెళుతున్న చంద్రాచారి గాయపడగా తృటిలో పెనుప్రమాదం తప్పింది.మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు తక్షణమే వన్ టౌన్ సీఐ చాంద్ బాషా, ట్రాఫిక్ ఎస్.ఐ సుబ్రహ్మణ్యం, టీడీపీ యువనేత పూలకుంట హరిబాబు, పూలగంటి మల్లి కార్జున, మాకినేని చంద్రశేఖర్ ఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌కు అంతరా యం ఏర్పడకుండా చర్యలు చేపట్టారు. అటవీశాఖ అధికారులు చెట్టును రోడ్డుపైన లేకుండా తొల గించే కార్యక్రమాలు చేపట్టారు. ట్రాఫిక్ పోలీసులు వాహన దారులకు ఇబ్బంది లేకుండా దారి మళ్లించారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ చింతచెట్టు అకస్మాత్తుగా కూలిన విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే మాకు సమాచారం అందించి చెట్టును తొలగించాలని ఆదేశిం చారని, అధికారులతో కలిసి చెట్టును తొలగించడంతో పాటు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.ఎమ్మెల్యే చొరవకు పట్టణ ప్రజలు కురిపిస్తున్నారని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రచయితల మహాసభలకు మండలికి ఆహ్వానం

## ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

కడప కల్చరల్, మేజర్ న్యూస్: 2025 జనవరి చివరి వారంలో కడప నగరంలో జరిగే వైయస్సార్ జిల్లా రచయితల మహాసభలకు తెలుగు భాషా సేవకులు, భాషోద్ధారకులు, శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్‌ను ఆహ్వానించినట్లు ఆ సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి తెలియజేశా రు.ఆదివారం కడప ఆర్,బి గెస్ట్ హౌస్‌లో రచయితల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు బుద్ధ ప్రసాద్‌ను కలిశారు. ఆయన సాను కూలంగా స్పందించి తప్పకుండా వస్తానని హామీ ఇచ్చారని ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి తెలిపారు సంఘం మొదటి మహాసభల్లో వైయస్సార్ జిల్లాకు సంబంధించిన చరిత్ర, సంస్కృతి, సాహిత్యం అనే అంశాలపై ప్రసిద్ధమైన వారి తో పత్ర సమర్పణలు చేయించామని, ఇప్పుడు జరిగే మహాసభల్లో రాయల సీమకు సంబంధించి ఇదే అంశాల పైన, తర్వాత సంవత్సరం రాష్ట్రస్థాయిలో చరిత్ర, సంస్కృతి, సాహిత్యం అనే అంశాలపైనే సమగ్రంగా పత్ర సమర్పణలు చేయిస్తామని అన్నారు. ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం ఈ మహాసభలకు మండలితో పాటు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ను ,తెలంగాణ రాష్ట్ర మాజీ సలహాదారులు రమణాచారిని ఆహ్వానిస్తున్నట్లు తెలియజేశారు. ఉపాధ్యక్షులు విద్వాన్ డాక్టర్ గానుగ పెంట హనుమంతరావు 2025 జనవరిలో జిల్లా రచయితల మహాసభలను ప్రతిష్టాత్మకంగా నిర్వహి



స్తున్నట్లు చెప్పారు. గౌరవ సలహాదారులు పిచ్చయ్య చౌదరి మహాసభల్లో ఎక్కువ యువతకు ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. కోశాధికారి డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ సదస్సులతో పాటు కవి సమ్మే ళనాలు ఉంటా యన్నారు. సభ్యులు డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి మహాసభల్లో సాహిత్య పరమైన అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాలలో పేకాటపై నిఘా: ఎస్సై నవీన్



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ (రూరల్) రైల్వేకోడూరు మండల పరిధి లోని గ్రామీణ ప్రాంతాలలో పేకాట ఆడు తున్న వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని పూర్తిస్థాయిలో వాటిని నిర్మూలిస్తు న్నా మని ఎవరైనా వాటిపై ఆసక్తి చూపితే కఠిన చర్యలు తీసుకుంటామని రైల్వే కోడూరు ఎస్సై నవీన్ అన్నారు. ఈ సంద ర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయచోటి ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి సిఐల ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘాను ఉంచామని అసాంఘిక కార్యక్రమాలపై ఎవరైనా దొరికితే కఠినంగా ఆంక్షలు ఉంటాయని ఆయన అన్నారు. తాగి వాహనాన్ని నడిపితే కేసును నమోదు చేస్తామని అన్నారు. రాత్రివేళల్లో ఆటో డ్రైవర్లు సం బంధిత ఐడి కార్డు డ్రైవింగ్ లైసెన్స్ తప్పక ఉంచుకోవాలని గ్రామీణ ప్రాంతా లలో రైతుల ట్రాన్స్ఫార్మర్లు దొంగిలించబడుతున్నాయని సమాచారం రావడంతో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఎవరైనా అటువంటి చట్టపరమైన నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు కేసులు నమోదు చేస్తామన్నారు. సమావేశంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థిని మృతిపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

బద్వేల్ ఘటనలో నిందితుడిని వెంటనే శిక్షించేందుకు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ

నేరస్తుడికి మరణ శిక్ష స్థాయి శిక్ష పడేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం

మహిళలపై అఘాయిత్యాలు చేసేవారికి ఈ శిక్ష ఒక హెచ్చరికగా ఉండాలన్న సిఎం చంద్రబాబు

కడప, మేజర్ న్యూస్: : జిల్లా బద్వేల్ లో యువకుడు పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో తీవ్రంగా గాయడిన ఇంటర్ విద్యార్థిని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్ ఉన్న విద్యార్థిని ఒక దుర్మార్గుడి దుశ్చర్యకు బలికావడంపై ముఖ్యమంత్రి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై నిన్నటి నుంచి పోలీసు అధికారులతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి... ఎప్పటికప్పుడు ఆమెకు అందుతున్న చికిత్స గురించి, కేసు విచారణ గురించి తెలుసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేశామని జిల్లా ఎస్పీ సిఎంకు వివరించారు. వేగంగా విచారణ పూర్తి చేసి, నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూడాలని సిఎం ఆదేశించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయడం అంటే....హంతకుడిని త్వరగా, చట్టబద్ధంగా శిక్షించడమే అని సిఎం అన్నారు. ప్రత్యేక కోర్టు లో ఫాస్ట్ ట్రాక్ విధానంలో ఈ కేసు విచారణ పూర్తి చేసి నిందితుడికి శిక్షపడేలా చూడాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఘటనలో నేరస్తుడికి మరణ శిక్ష స్థాయి శిక్ష పడేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. మహిళలు, ఆడబిడ్డలపై అఘాయిత్యాలు చేసేవారికి ఈ ఘటనలో పడే శిక్ష ఒక హెచ్చరికగా ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.



## ఆధునిక సౌకర్యాలతో అరబిక్ ఫ్యామిలీ రెస్టారెంట్



కడప ఏడురోడ్ల మేజర్ న్యూస్: కువైట్, దుబాయ్,కత్తర్ లాంటి గల్ఫ్ దేశాల్లో ఉన్నటువంటి ఆధునిక సౌకర్యాలతో కూడిన ఫ్యామిలీ రెస్టారెంట్ ను కడప నగరంలోని రెండవ గాంధీ విగ్రహం బాంబే లాడ్జి వద్ద రాయల్ అరబిక్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ఆదివారం లాంఛనంగా ప్రారంభించ డం జరిగిందని ప్రొప్రైటర్లు ఔరంగజేబు, నవాజ్, మౌలానాలు తెలిపారు ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఇందులో బిర్యానీ, అరబిక్ మస్కట్ బిర్యానీ, ఇండియన్ చైనీస్ తందూరి , మిల్క్ స్వీట్ జ్యూస్ వివిధ రకాల ఐస్ క్రీములు లభిస్తాయని చెప్పారు ఫ్యామిలీతో కలిసి వస్తే పూర్తి సెక్యూరిటీ ఉంటుందని చెప్పారు. ఒక సారి తమ రాయల్ అరబిక్ రెస్టారెంట్ ను సందర్శిం చాలని కోరారు. వివాహాది శుభకార్యాలకు క్యాటరింగ్ సౌకర్యం ఇండోర్, అవుట్ డోర్ వసతి కలదని చెప్పారు